నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

26 శుక్రవారం, జులై 2024 పేజీలు: 08


## సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీచేసిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి



మదనపల్లె మేజర్ న్యూస్ : మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గురువారం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి సరోజ దేవి తనిఖీ చేశారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్లో ఆదివారం అర్ధరాత్రి ఫైళ్ల దగ్ధం ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించడం తెలిసిందే. ఘటనకు సంబంధాలు ఉన్నాయనే అనుమానంతో భూ కబ్జాదారుల అక్రమ రిజిస్ట్రేషన్లపై ఐజి తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి నివేదికలను సేకరించారు. ఇప్పటికే రెవిన్యూ శాఖ ప్రధానకార్యదర్శి సిసోడియా మదనపల్లెలో తిష్టవేసి రెవిన్యూ సిబ్బందిని విచారిస్తున్నారు. అలాగే సీఐడి విభాగం అధికారులు సబ్ కలెక్ట రేట్లో ఫైళ్ల దగ్ధం పై లోతుగా దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, తన 11బృందాలతో అనుమానితులను వేరువేరు ప్రాంతాలకు తరలించి విచారిస్తుండడం తెలిసిందే... ఘటన జరిగి ఐదు రోజులైనా కేసును నిగ్గు తేల్చలేని పరిస్థితి నెలకుంది. ఇదిలా ఉండగా సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రహరీ గోడలు ఎత్తు తక్కువ సైజు ఉండడం. బయట వ్యక్తులు గోడ దూకి లోనికి ప్రవేశించి సీసీ కెమెరాలు లేని చోట 4లో

## జిల్లాను అన్ని రంగాల్లో టాప్-5 లో నిలపాలి

### ప్రైమరీ సెక్టార్ల అధికారుల సమీక్షా సమావేశం

### దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: ప్రాధాన్యతా రంగాలను అన్నివి ధాలా పటిష్టం చేసి రాష్ట్రంలో జిల్లాను టాప్-5 లో నిలపాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జేసి అదితి సింగ్ తోకలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకం దార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించా లని తెలిపారు. పశువులు, గొర్రెలు, మేకల పెంపకందార్లు.. ఖచ్చితంగా ప్రభుత్వం కల్పిస్తున్న పశుభీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాల న్నారు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్లు, మార్కెటిం గ్ గిడ్డంగుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారుజిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా.. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు 4లో




**వలస నాయకులకే అగ్ర తాంబూలం - అప్పుడు వైసిపి ఇప్పుడు టిడిపిలోనూ వారే..**

**లో లోపల ఉడికి పోతున్న తెలుగు తమ్ముళ్లు.. గెలిచిన రోజు నుండి టిడిపి భజనలో వైకాపా నాయకులు**

**కష్టపడ్డ వారికి ప్రాధాన్యత ఎక్కడ అంటూ అధిష్టానానికి ఫిర్యాదులు.. జెసీ ప్రభాకర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలంటున్న తెలుగు తమ్ముళ్లు**

కష్టపడితే చాలదు ఆ కష్టానికి నిజ మైన ఫలితం లభించినప్పుడే సంతోషం కలుగుతుందని ఎవరు చెప్పారో కానీ తెలుగు తమ్ముళ్లకు మాత్రం కష్టపడ్డా ఫలితం మాత్రం లభించలేదని జోరుగా విమర్శలు వినిపిస్తున్నాయి. టిడిపి పవర్లోకి వచ్చిన పెత్తనం మాత్రం వైసీ పీ నుంచి వచ్చిన నాయకులదే ఉంటుం దని, మరి అక్కడ వారే ఇక్కడ వారే పెత్తనం చేస్తే మరి ఇన్నాళ్లు కష్టపడ్డ తెలుగు తమ్ముళ్ల పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పెనము పై నుండి పొయ్యిలోకి పడినట్టు ఉంది తెలుగు తమ్ముళ్ల పరిస్థితి.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఐదు సంవత్సరాలు అనేక ఇబ్బందులు, ఆటుపోట్లు, కేసులు ఇవన్నీ ఎదుర్కొని ఎలాగైనా వైసీపీని ఓడించి టిడిపి అధికారంలోకి వస్తే ఈ బాధలు తప్పి తాము కూడా చక్రం తిప్పవచ్చని ఆశపడ్డ టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు ఏమాత్రం మింగుడు పడటం లేదు. ఎన్నికల ముందు వైసీపీ నుండి టిడిపి లోకి వచ్చిన నాయకులు కండువా మార్చగలిగారేమో కానీ వారి పార్టీ భావజాలాన్ని మాత్రం ఏ మాత్రం వదిలిపెట్టడం లేదని, అందుకే టిడిపి పవర్ లోకి వచ్చినా పెత్తనం మాత్రం వైసిపి వలస నాయకులే కొనసాగిస్తూ టిడిపి కార్యకర్తలు నాయకులె టార్గెట్ గా వారిని బయటికి పంపించేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తూ టిడిపిని కబ్జా చేసి ఇక్కడ కూడా పెట్టడం ఎలా రాబోయే ఎన్నికల సమయానికి వైసీపీని బలవపేతం చేసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పలువురు తెలుగు తమ్ముళ్లు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అది ఎంతలా అంటే అనేక సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ కోసం పని చేసిన నాయకులను కాకుండా నిన్న మొన్న తమ అవసరాల కోసం పార్టీలు మారి వచ్చిన వ్యక్తులకు పెద్దపీట వేస్తున్న తీరు చూస్తుంటే పరిస్థితి ఇట్టే అర్థం అవుతుంది. ప్రస్తుతం గత ప్రభుత్వంలో ఉన్న అధికారులే కొనసాగుతుండడంతో ఇప్పటికీ వైసీపీ నాయకుల పెత్తనం అలాగే కొనసాగుతుంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమను ఇబ్బందులు వచ్చిపెట్టిన వైసీపీ నాయకుల పై ఏదో ఒక విధంగా తమ పంతం నెరవేర్చుకోవచ్చు అనుకున్న తెలుగు తమ్ముళ్లకు వారే తమ సహచరులుగా తమ పార్టీలో చక్రం తిప్పుతుండడం చూస్తుంటే నవ్వాలో ఏడవాలో తెలియక ఇదేమి కర్మ దేవుడా అంటూ లోలోపల కుమిలిపోతున్నారు. ఇది ఎంతలా అంటే వలస నాయకులకు ఉన్న ప్రాధాన్యత ప్రస్తుతం అనేక సంవత్సరాలుగా టిడిపిలో కొనసాగిన నాయకులకు లేకపోవడం చూస్తుంటే అక్కడ వారే ఎక్కడా వారేనా అంటూ పలువురు టిడిపి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు వైకాపా నుంచి టిడిపిలోకి వచ్చి మంచి స్థాయిలో ఉన్న కొందరు నాయకుల గత పరిచయాల దృష్ట్యా అనేకమందికి వైసిపి నాయకులు టిడిపిలోకి వచ్చేందుకు పావులు కదుపుతుండడం, ఒకవేళ టిడిపిలో చేరే అవకాశాలు లేకపోతే లోపాయి కారి ఒప్పందంతో అయినా 8లో

## అటవీ ప్రాంతాలలో కూబింగ్

### సిద్ధవటం ఫారెస్ట్ రేంజర్ అధికారి కళావతి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి సారథ్యంలో గురువారం కడప ఫ్లేయింగ్ స్క్వాడ్ సిబ్బంది సిద్ధవటం అటవీ శాఖ సిబ్బంది రెండు స్పెషల్ టీం గా ఏర్పడి నాలుగు ఫారెస్ట్ బీట్ లలో సమస్యాత్మక ప్రదేశాలలో భారీగా నిర్వహించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఎర్రచందనం తరలిపోకుండా దుండగులపై ప్రత్యేక నిఘఏర్పాటు చేసి 6లో

## అధికారులు రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి. సిసోడియా

### రెవెన్యూ అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి - అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని రెవెన్యూ రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి.సిసోడియా అధికారులకు సూచించారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన సందర్భంగా మదనపల్లెకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్ పి. సిసోడియా, అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, లతో కలిసి గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలోని హెచ్ ఎన్ ఎస్ ఎస్ కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై మూడు జిల్లాల ఆర్డీవోలు, తహసిల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి.సిసోడియా మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైందని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాబోయే రోజులలో ఏ రకమైన అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పక్కాగా రికార్డులు మెయింటినెన్స్ చేయాలన్నారు. 20 సంవత్సరాలు పూర్తి కాకముందే ఎక్కడ కూడా డి.పట్టా ఇవ్వకూడదని ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లయితే సర్వే చేయించాలన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు ప్రతి చిన్న విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో -

# మురుగు కనపడలేదా ?




**కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్.** ఇది ఎక్కడ మారుమూల ప్రదేశమో , మురికివాడో కాదు కడప నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లోనిది ఆర్టీసీ లో ప్రయాణం సురక్షితమే దీన్ని ఎవరు కాదనలేరు కానీ కడప ఆర్టిసి బస్టాండ్ లో పరిసరాలు అంత సురక్షితం కాదని ప్రయాణికులు పేర్కొంటున్నారు అంబేద్కర్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ లోపలికి వెళ్లే మార్గం పెద్ద ఎత్తున మురుగునీటితో నిండిపోయింది దాని పక్కనే స్కూటర్ స్టాండ్ ఉంది ఇందు లోకి కూడా మరుగునీరు వస్తున్నాయి చాలా రోజులు నిల్వ ఉండటం వల్ల మురుగునీరు ఆకుపచ్చని వర్ణంలో ముక్కుపుటాల అదిరేలా దుర్గంధం వస్తుంది ఇందులో ఈగలు దోమలు పురుగులు వ్యాప్తి చెందుతూ ఉండడంతో ఆ చుట్టూ ఉన్న పరిసరాలు తీవ్ర అపశుభ్రత వాతావరణం లో ఉన్నాయి. ఈ దోమలు కాటేస్తే రోగాలు తప్పదని ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు ఇలా నీటితో నిండినప్పుడల్లా నగరపాలక సిబ్బంది మున్సిపల్ సెప్టిక్ ట్యాంకులతో నీరు తోడయాల్సి వస్తుందే తప్ప శాశ్వత పరిష్కారం లభించడం లేదు నగరపాలక ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా దీని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు

# పోయిన నగదు బాధితులకు అప్పగించిన నందలూరు ఎస్సై

**నందలూరు మేజర్ న్యూస్** పోయిన నగదు ను బాధితులకు పోలీసులు అప్పజెప్పిన సంఘటన నందలూరులో గురువారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై నందలూరు ఎస్సై మహమ్మద్ అబ్దుల్ జహీర్ మాట్లాడుతూ కడపకు చెందిన మల్లు దివాకర్ తిరుపతి నుండి కడపకు వెళ్తూ నందలూరు లో టీ తాగేందుకు దిగుతుండగా కారులో ఉన్న 90 వేల రూపాయల నగదు పర్సు కింద పడిపోయింది. అది గమనించని వారు కడపకు వెళ్లి చూసుకోగా డబ్బున్న పర్సు కనబడకపోవడంతో నందలూరుకు వచ్చి పోలీసులను ఆశ్రయించగా వారు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక వ్యక్తికి ఆ పర్సు దొరికింది. దీంతో వాణ్ణి గుర్తించి ఆ వ్యక్తి నుండి నగదును పోలీసులు స్వాధీ నం చేసుకుని బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్, పోలీసులు దిలీప్ కుమార్, మహేంద్ర, పాల్గొన్నారు.

# నేడు హార్టిసెట్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజు పేట ఉద్యాన కళాశాల లో శుక్రవారం హార్టీసెట్ 2024 ను నిర్వహిస్తున్నట్లు అనంతరాజుపేట హార్టికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ కె గోపాల్ పాత్రికేయులకు తెలిపారు. హార్టిసెట్ శుక్రవారం ఉదయం 10 నుండి 12 గంటల మధ్య నిర్వ హించే ప్రవేశ పరీక్ష అని అందుకు 67 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని, హాల్ టికెట్ అందని వారు కళాశాలలో తమ ఐడి ప్రూఫ్ను చూపించి డూప్లికేట్ పొందవచ్చని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ ఏపీకి ఊపిరి

### టిడిపి మైనార్టీ విభాగం అధ్యక్షుడు జుబేర్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన బడ్జెట్లో 15వేల కోట్లు మంజూరు చేయ డం అత్యంత గొప్ప విషయ మని రైల్వేకోడూరు టిడిపి మైనార్టీ నాయకుడు జుబేర్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రత్యేక నిధులు కేటాయిం చడం ఐదు కోట్ల ప్రజల హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రవేశపెట్ట డం వల్ల ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి అలాగే మన రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలు చాలా గ్రామాలు వెనుకబడి ఉన్నాయని వాటిని అభివృద్ధి చెందడానికి దోహదపడతాయని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ డెవలప్మెంట్ సభ్యులు అంకిపల్లి భువనేశ్వర్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంటు రోగాలను అరికడదాం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** రానున్న వర్షాకాల పరిస్థితుల్లో అంటూ రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల యుఓపి ఆర్డి సిహెచ్ నాగార్జున అన్నారు. గురు వారం స్థానిక మండలంలోని ఎస్ ఉప్పరపల్లిలో సర్పంచ్ ఆనాల కవిత చంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల ను గుర్తించి బ్లీచింగ్ పౌడర్ ఫినాయిల్ తదితర క్రిమిసంహారక మందులను మురికి గుంతల్లోనూ, మురికి కాలువలలోను చల్లాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ముఖ్యంగా సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామీణ ప్రాంతాలలో దోమలను అరికట్టే విధంగా ప్రజలకు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ పంచాయతీ సెక్రటరీ, డి డి ఓ రత్నరాజు హెల్త్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి

### రక్తదాన వారోత్సవాల్లో ఎంపిడిఓ దివిజ సంపతి



**వేంపల్లె మేజర్ న్యూస్:** 18 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరూ రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని వేంపల్లె మండల అభి వృద్ధి అధికారిణి దివిజ సంపతి పిలుపు నిచ్చారు. గురువారం స్థాని క పాలిటెక్నిక్ కళాశాలలో యువ గంగా రూరల్ ఎన్విరాన్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన వారోత్సవానికి ఎంపిడిఓతో పాటు ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ సాజిద్ బాషా, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, మధర్ థెరిస్సా సేవా సమితి ఛైర్మన్ జుటూరు రవికుమార్, రెడ్‌క్రాస్ ప్రత్యేకాధికారి శివశంకర్ హజరై ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థులు మొత్తం 35 మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో ఎస్వీకే వాలంటీర్ సుబ్బయ్య, అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్‌హేమంత్, సిబ్బందిలావణ్య, చిన్నగుర్రప్ప, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

# ఏపీకి మోసపూరిత బడ్జెట్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్** జమ్మలమడుగు సిపిఎం కార్యదర్శి జి ఏసుదాసు కమిటీ సభ్యులు దాసరి విజయ్ అన్నారు గురు వారం ఎన్జీవో హోంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ బడ్జెట్ కాను 48 లక్షల కోట్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టారు. కానీ ఏపీకి మాత్రం వరల్డ్ బ్యాంకు నుండి 15వేల కోట్లు అప్పు ఇప్పిస్తున్నామంటూ స్వయాన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పడం దుర్మార్గమని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల పైన ఏ మాత్రం గౌరవం లేదని అన్నారు. 48 లక్షల కోట్ల బడ్జెట్లో ఏపీకి గ్రాంట్ కింద బడ్జెట్ కేటాయించకుండా ఏపీ ప్రజలకు మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వం తో ఎన్డీఏ కూటమి నుండి టిడిపి ప్రభుత్వం కూటమిని విరమించుకోవాలని వారు అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్ కడప ఉక్కు పరిశ్రమ.పోలవరం ప్రాజెక్ట్. విశాఖ రైల్వేజోన్ దుగ్గరాజపట్నం పోర్ట్ఏపీ రాజధాని వెనకబడిన రాయలసీమ జిల్లాలకు ఎలాంటి బడ్జెట్ కేటాయించకుండా15 వేల కోట్లు వరల్డ్ బ్యాంకుతో రుణం ఇప్పివ్వడం అనేది ఏపీకి చేస్తున్న ద్రోహం అని వారు అన్నారు. కార్యక్రమంలో ఏ.వినయ్‌కుమార్, భాష, శీను, కరిముల్లా పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### మదనపల్లి కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ వెల్లడి



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** అన్న మయ్య జిల్లాలోని ప్రముఖ పర్యా టక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ వైజ్ఞానిక సదస్సులో గురు వారం పారిశుద్ధ కార్మికుల నుద్దేశించి మదనపల్లి కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ప్రసం గించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు తరతరాలుగా పారిశుధ్య పనులు ద్వారా సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికులకు అండగా వుంటుందని తెలిపారు.

# పీలేరులో దొంగలు పడ్డారు

**పీలేరు మేజర్ న్యూస్** అన్న మయ్య జిల్లా నియోజకవర్గ కేంద్ర మైన పీలేరు పట్టణ శివారులో మంగళవారం రాత్రి దొంగలు పడి 60 వేల రూపాయలు నగదు వంద గ్రాములు బంగారం దోచు కెళ్ళిన సంఘటన చోటుచేసు కుం ది. పీలేరు ప్రకృతి వ్యవసాయ నిపుణులు షేక్ పాదశ మదనపల్లి రోడ్డు లోని హుమేన్ ఫంక్షన్ హాల్ వద్దా మూడు నెలలకు మునుపు నూతన గృహాన్ని నిర్మించుకున్నారు. బుధవారం రాత్రి నిద్రిస్తుండగా చెప్పుడు చేయకుండా ఇంటి వెనుక భాగం నుండి తడుపు తలుపు గల్లెం తీసి ఇంటిలోనికి ప్రవేశించి బీరువలో దాచి ఉంచిన 60,000 నగదును,500000 విలువచేసే బంగారు దొంగలు దోచుకెళ్ళారు. బుధవారం తెల్లవారితే గమనించిన బోదేశా పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా పీలేరు మండలంలోని పలు గ్రామాలలో కూడా చోరీలు జరుగుతున్నాయి ద్విచక్ర వాహనాలు ఎత్తుకెళ్లి బయట ప్రాంతాలలో విక్ర యించు చున్నారు. రైతుల భూముల వద్ద బోరు మోటార్లు వైర్లు కూడా తెంపుకొని తీసుకెళుతున్నారు. దీనిపై పోలీసులు స్పందించాల్సి ఉంది.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నారాయణ



**పీలేరు మేజర్ న్యూస్** రాజ్యాం గ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు పీలేరులో స్థలం కేటాయించా లని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ గురు వారం తెలిపారు. ఈ మేరకు స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గూడ రేవు పల్లి గ్రామం సర్వేనెంబర్ 200/3 లో విస్తీర్ణం 0.53 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని ఆ భూమిని అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించాలని పలుమార్లు తాసిల్దార్ కు, జిల్లా కలెక్టర్‌కి, వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయనకు ఎలాంటి ప్రయోజనం లేక పోయిందని ఇకనైనా స్పందించి జిల్లా పాలనధికారి పై కనపరిచిన సర్వే నెంబర్లో గల భూమిని కేటాయించాలని గుర్రం నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పిటిసి జయరాం, డేవిడ్, సుబ్బు పాల్గొన్నారు.

# రోడ్డంతా గుంతల మయం



**జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్** జూలై 25 :జమ్మలమడుగు పట్ట ణంలోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి మూడు రోడ్ల కూడలి వరకు వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది, అడుగడుగునా గుంతలతో స్థానికులు వాహనదారులు, ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతు న్నారు. మూడు రోడ్ల కూడలి నుండి దాదాపు రోజుకు వందల సంఖ్యలో ఈ రోడ్డునే వెళ్తూ ఉంటారు, కూడలి నుండి దాదాపు ప్రతిభా స్కూల్ వరకు, రోడ్డు మొత్తం గుంతలు పడ్డాయి, స్కూలుకు వెళ్లే చిన్నారుల సైతం, ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఈ రోడ్డు ఇలానే ఉందని మరమ్మతులు కూడా చేయడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు




**తొండూరు మేజర్ న్యూస్** పర్యావరణ పరి రక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలు చేస్తాయి. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించే మట్టి ప్రతిమలే ప్రతిష్టించి పూజించాలని తొండూరు ఎస్సై లక్ష్మి నారాయణ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకునేం దుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కాలుష్యానికి కారణమయ్యే, ప్రజల కు ఇబ్బందులు కలిగించే ప్లాస్టిక్, రసాయన వినియోగాన్ని తగ్గించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మట్టి గణపతులను పూజించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు.

# సిడిపిఓ రాజేశ్వరి దేవిని సస్పెండ్ చేయాలి : టిడిపి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్** జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేస్తున్న సిడిపిఓ రాజేశ్వరి దేవి అవినీతి అక్రమాలకు పాల్పడు తోందని, అక్రమ పద్ధతిలో అంగన్వాడి సహాయకురాలను, గత సంవత్స రం నవంబర్ లో వచ్చిన నోటిఫికేషన్‌లో అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని, తెలుగుదేశం పార్టీ విభాగం నాయి బ్రాహ్మణ సంఘం పార్లమెం ట్ అధ్యక్షుడు గజ్జల గోవిందు తెలిపారు. గజ్జల గోవిందు గురువారం నాడు స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులుకి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్లో 23 వ తేదీన వచ్చిన అంగన్వాడి సహాయకురాళ్లు మినీ అంగన్వాడి సహాయకు రాలు భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తే ఈ నోటిఫికేషన్‌ను అదునుగా ఉపయోగిం చుకుని జమ్మలమడుగు సిడిపిఓ రాజేశ్వరి దేవి జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మూడవవార్డ్ పలగాడి వీధి అంగన్వాడీ కేంద్రంలో 7వవార్డ్ పరిధిలోని డాక్టర్ ఎం.ఎల్ నారాయణరెడ్డి వీధిలో నివాసం ఉన్న మహిళకు అంగన్వాడి సహాయకురాలుగా నియమించడం జరిగింది. ఈ నియామకం సక్రమమైన పద్ధతిలో జరగలేదని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతి రేకంగా జరిగిందని ఈనెల 15న రెవెన్యూ డివిజనల్ అధికారికి ప్రజా సమ స్యల పరిష్కార వేదిక నందు ఫిర్యాదు చేయగా, సమస్యను పరిష్కరించకపోగా, తప్పుడు పద్ధతుల్లో అక్రమంగా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, పర్యవేక్షకురాలు నివేదిక అనే పేరుతో తప్పుడు నివేదికను ఆర్డిఓకి సమర్పించి, దరఖాస్తుకు సమర్పించిన వాటిని పరిగణలోకి తీసుకోకుండా తనదైన మార్కు లో తెలివితేటలను ప్రదర్శిస్తూ, మూడో వార్డులో ఉన్న అర్హుల ను, నిరుద్యోగ యువతులను మోసం చేస్తున్న ఇటువంటి అధికారిపై తక్షణం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఇలాంటి అధికారి మరి కొంత మంది అర్హులైన నిరుద్యోగ యువతులను మోసం చేసి, అవినీతికి పాల్పడి, అక్రమ పద్ధతుల్లో అనర్హులకు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని, తక్షణం దీని మీద జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి విచారణ కమిటీ వేసి నిజాలు బయటికి తీయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ ప్రసాద్ పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** పులివెందుల డిపో నందు డయల్ యువర్ డిఎం కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు పులివెందుల డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ నెంబర్ 9959225780 కు చేయాలన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వాట్సాప్ ద్వారా 9959225780 నెంబర్‌కు తమ సమస్యలను మెసేజ్ రూపంలో తెలపవలనని అన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల నిర్లక్ష్యం



**తొండూరు మేజర్ న్యూస్** ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వైద్యులు ఉన్నారు. మండలంలో మురుగు నిల్వలను పారిశుధ్యం చేయుటకు వైద్య సిబ్బంది కరువయ్యారు. వస్తారు మురుగునీరు ఉన్న చోట ఫొటోకు ఫోజు ఇవ్వడం తప్పపనికి అసలు బద్ధకస్థులు వీరే నిదర్శనం. గ్రామీణ ప్రాం తాల్లో వ్యాధుల బారిన పడి ఎంతో మంది ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. చిన్న పిల్లలు ఆ మురుగులోనే ఆడుకుంటూ డెంగ్యూ, మలేరియా, వ్యాధుల బారినపడి రక్తకణాలు లేక బెంగళూరు, కర్నూలు, హైదరాబాద్ లాంటి గొప్ప ప్రవేటు ఆసుపత్రికి వెళుతున్నారు. దీంతో ఒక్కోక్క చిన్నారికి లక్షల డబ్బులు ఖర్చు అవుతున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే ఇంతటి అనర్థాలు జరగని పలు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది పనులను పర్యవేక్షించాలని గ్రామస్తులు తెలుపు తున్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని వేముల సబ్ స్టేషన్ 33/11 కేవి పరిధిలోని గొందిపల్లి ఫీడర్లో కొత్తగా లైన్లు లాగడం కోసం నేటి నుంచి ఈ నెల 29 వ తేది వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది అని వేముల జే ఈ దినేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం. అనగా నేటి నుంచి 29 వ తేది వరకు కొత్తగా లైన్లు లాగడం కోసం 33/11 కేవీ వేముల సబ్ స్టేషన్ నందు గల 11కేవీ గోందిపల్లి ఫీడర్ లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల 30 నిమిషలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున వినియోగదారులు రైతులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు

# కౌలు రైతులు సాగుకు కార్డు తప్పనిసరి

## జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



**రామాపురం మేజర్ న్యూస్:** భూమిలేని కౌలు రైతులు భూమి ఉన్న రైతుల నుంచి భూమి కౌలుకు తీసుకొని వారు సాగు చేసుకునే వారు పంట సాగుకు పత్రం కార్డు తప్పనిసరిగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి వ్యవసాయ క్షేత్రంలో గురువారం రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందితో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకొని సాగుచేసుకునే రైతులు కార్డు పొంది ఉంటే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతాయి అన్నారు. పిఎం కిసాన్ పథకానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ఈ కేవైసీ పూర్తి చేయించాలన్నారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎల్లప్పుడు రైతులకు అందు బాటులో ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం పకృతి వ్యవసాయం సిబ్బందితో సమావేశం నిర్వహించి రైతులకు వ్యవసాయ సాగుపై తగు సూచనలు సలహాలు ఆయన ఇచ్చారు. సాగు రైతుల సంఖ్యను పెంచి పని తీరును మెరుగుపరచాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం పొలంలో ఆయన సందర్శించి లింగ కర్షక బుట్టలు. పసుపు పల్లెముల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని వై నాగమణి .రైతు సేవా కేంద్రాల సిబ్బంది. పకృతి వ్యవసాయ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ రేణుకా యల్లమ్మ జాతర



**పెనగలూరు మేజర్ న్యూస్** పెనగలూరు మండలం ఓబిలి గ్రామంలోని కాలీ పెంచలయ్య ఆహ్వానం మేరకు శ్రీ గంగమ్మ తల్లి, రేణుక యల్లమ్మ తల్లి జాతర కు హాజరై రైల్వేకోడూరు నియో జకవర్గ టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు తీసు కున్నారు. అనంతరం ఓబిలి గ్రామంలోని కాలీ పెంచలయ్య కుటుంబీకులు ముక్కా వరలక్ష్మిని సన్మానించి. భోజన కార్యక్రమం తరువాత గౌరవప్రదంగా వరలక్ష్మికి పట్టు వస్త్రాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొత్తపల్లి కళాచంద్ర, మండల జనసేన యువ నాయ కుడు గొబ్బూరి హరి, చంద్రబాలు, ఓదోటి శివ, ముసుగు ఓంకార్, ముసుగు చంగయ్య, శివ పాల్గొన్నారు.

# పాఠశాలలకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని నీలకంరావుపేట తో పాటుగా గువ్వల చెరువు. కల్ప నాయిని చెరువు. బండపల్లె. కుమ్మ రపల్లి. దూదేకుల పల్లె. రాచపల్లి. చిట్లూరు. సరస్వతిపల్లె గ్రామాలలో పారిశుధ్య లోపం తీవ్రంగా ఉంది. గ్రామాలలో మురికి నీటితో సహా చెత్తకుప్పలు వీధులలోని దర్శనమిస్తున్నాయి. నీలకంఠ రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు. ఉర్దూ. పాఠ శాలలకు వెళ్లే విద్యార్థులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే వర్షాకాల సీజన్ అయినందున ఆ చెత్తకుప్పలపై వర్షపు నీరు నిలవడంతో ఇటు తరగతి గదు లతో పాటు బయట పాదచారులు వెళ్లాలన్న దుర్గంధం వెలజులుతుంది. పగటి పూటనే దోమల సంచారం తీవ్రంగా ఉంది. కుళాయి లకు వచ్చు మంచినీరు గ్రామాలలో కుల్లాయిలకు ట్యాపులు లేకపోవడంతో నీరు విచ్చలవిడిగా వెళ్లడంతో గ్రామంలోని వీధులలో బుర్దమయంగా మారింది. సంబంధిత అధికారులు ఈ సీజన్లో అరాకొర పనులు చేయడం వల్ల అవి చెత్త కుప్పలతో పేరుకుపోవడంతో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 9వ రోజుకు చేరుకున్న చాతుర్మాస దీక్ష

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల సమీపాన ఉన్న దేవర కోనలో గురువారం చాతుర్మాస దీక్ష 9 వ రోజుకు చేరింది. గురువారం ఉదయం భాగవత పారాయణం భాగవత పఠనం కొనసాగింది. ఆలాగే అనంతపురం ఆశోకనగర్కు చెందిన దివంగత చెన్నంరెడ్డి శ్రీ సంజీవా ండ్డి ఆరాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు సంజీవరెడ్డి భాగవతం సమాజంనకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వకులు శ్రీదత్త రాజమునీద్ర. సంజీవరెడ్డి చిన్న కుమారుడు విషేశ్వరరెడ్డి అనంతపురం వైఎస్ఆర్ జిల్లాల భాగవతులు తదివాసు దేవాయ ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే ప్రతి ఒక్కరూ వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# చేనేత రంగానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం బాధాకరం

## ఐపిసిపి రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీర భాస్కర్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మంది ప్రజలు ఆధార పడి జీవిస్తున్న రంగం చేనేత రంగమని, 2024 బడ్జెట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా 200 కోట్లు మాత్రమే చేనేత రంగానికి కేటాయించడం చాలా బాధా కరమని చేనేత వర్గాలను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ప్రభు త్వాలు మారిన చేనేత కార్మికుల స్థితిగతులు మారలేదని,చేనేత రంగానికి ప్రాధాన్యతనివ్వకపోవడం బాధాకరమన్నారు. గత పది సంవత్సరాలలో చేనేత కార్మికులు వందల మంది పనులు లేక రోజు గడవక ఈ మధ్యకాలంలో ఆకలితో ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకొన్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.43 కోట్ల మంది చేనేతలు,నేతన్నలు ఉన్న దేశ బడ్జెట్లో దేశంలో అతిపెద్ద పరిశ్రమలను చేనేత రంగానికి 200 కోట్లు కేటాయించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. మన రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది చేనేత రంగంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని,వారికి ఇచ్చే గౌరవం ఇదేనా అన్నారు. వెంటనే చేనేత రంగానికి 300 కోట్ల బడ్జెట్ కేటాయించాలని లేనిపక్షంలో చేనేత సంఘాల నాయకులు ఏకమై ఉద్యమాలు ఉధృతం చేస్తామని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల కలయిక ఆనందదాయకం



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** పూర్వ విద్యార్థుల కలయిక ఆనంద దాయక మని వెల్లటూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం చెన్నకేశవ స్వామి దేవాలయంలో 1972 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు సంతోషం గా ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల కు వెళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులును శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థి చీదెల చంద్రశేఖర్ ప్రసాద్ పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానం రెండవ స్థానం మూడో స్థానం సాధించిన వారికి పదివేల రూపాయలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. రేనాటి సాంబ శివరెడ్డి పాఠశాలకు బీరువాను ఇస్తాననివాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో చందా వెంకట్ రెడ్డి, పోరెడ్డి బయపురెడ్డి, రామచంద్రుడు, శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి



**వీరబల్లి: మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలోని షికారిపాలెం గ్రామంలో కొండమ్మ అనే వివాహితను బుధవారం గ్రామ స్తులు చెట్టుకు కట్టేసి గుడ్లు, కర్రలతో గాయపరిచారు. కొండమ్మ ఇటీవల రెండవ వివా హం చేసుకుని గ్రామానికి చేరుకొంది ఆది గమనించిన గ్రామస్థులు ఆమె వివాహం చేసుకోవడం నేరంగా భావించిన కొంతమంది చిత్ర హింసలకు గురి చేసి గాయపడి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొండమ్మను జేబీపీ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సురేంద్రారెడ్డి పరామర్శించారు. అనంతరం కొండమ్మపై దాడికి పాల్పడిన వారిని విచారించి కఠినంగా శిక్షించాలని రాయ చోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తులసిరామ్‌కి విన్నవించారు.కొండమ్మకు జేబీపీ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ న్యాయమూర్తి జడా శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు

# శ్రీ సాయిలో ఓరియంటేషన్ కార్యక్రమం

**రాయచోటి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేటలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా స్టెప్ విభాగపు సీఈవో సాయి గ్రేస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అంకితభావంతో తరగతి గదిలోని పాఠాలను ప్రయోగశాలల యందు నిర్ధారించుకొని తరగతి పాఠ్యాంశాలపై పూర్తి అవగాహనతో అభ్యసించాలన్నారు. లక్ష్యసాధనలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుండి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. చదివే వయసులో మత్తు పదార్థాలకు మరియు సోషల్ మీడియాకు బానిస కాకుండా అనుకున్న లక్ష్యాన్ని అధిగమించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ భాస్కర్ వర్మ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అకాడమిక్ అంశాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై పట్టు సాధించి కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు ఎంతోమంది సాఫ్ట్ వేర్, బ్యాంకింగ్, ప్రభుత్వ , ప్రైవేటు ,అఖిల భారత సర్వీసులు యందు అత్యున్నత హోదాలో స్థిరపడ్డారన్నారు. యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులు సాధించారని వివరించారు. ప్రస్తుతం విద్యార్థులకు పారిశ్రామిక అవసరాలను తీర్చే పాఠ్యాంశాలను ప్రవేశపెట్టి, ప్రయోగశాలలకు అధిక ప్రాముఖ్యతను కల్పించే నాక్ మరియు అటానమస్ హోదా అతి త్వరలో తమ కళాశాలకు రానున్నదని వివరించారు. కావున దీనికి అనుగుణంగా మొదటి సంవత్సరం నుండే కోడింగ్ , అర్థమెటిక్, లాజికల్ మరియు ప్రోగ్రామింగ్ విభాగాలు యందు ప్రత్యేక శిక్షణ, వనరులు కల్పిస్తున్నామని తెలియజేశారు. మార్కుల కోసం కాకుండా తరగతి అంశాలపై పూర్తిస్థాయిలో విషయపరిజ్ఞానాన్ని విపులంగా బోధించడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని, వివరించారు. కళాశాలలో



వివిధ విభాగాలలో అత్యధిక నైపుణ్యం మరియు సుదీర్ఘ బోధన అనుభవం కలిగిన అధ్యాపకుల సహకారంతో ప్రతి సెమిస్టర్ యందు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలియజేశారు.తమ కళాశాల వివిధ శిక్షణ సంస్థలతోఎంఓయూ ఏర్పరచుకుని ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం అపేక్ష లాంటి టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్ మరియు సింపోజియం ద్వారా విద్యార్థుల నైపుణ్యతను మరియు సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, క్రీడలు, ఎన్.ఎస్.ఎస్ మరియు ఇతర సామాజిక కార్యక్రమాల యందు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సందర్భాలలో సాధించిన అకాడమిక్ ప్రతిభా పాటవాలను సాంస్కృతిక ప్రదర్శనల చిత్ర మాలికను ప్రదర్శించారు. హాజరైన విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో అతిథులను సన్మానించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

### డిఇఓకు యుటిఎఫ్ నేతల వినతి



రాయచోటి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్ జాబీర్ లు డిమాండ్ చేశారు.గురువారం వారు యుటిఎఫ్ నేతలతో కలిసి అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాశ్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 117 రద్దుచేసి,జిఓ 53 ప్రకారం టీచర్లను కేటాయించాలని,ప్రీ ప్రైమరీతో పాటు 1 నుండి 5 తరగతులు ఒకే పాఠశాలగా నడపాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్,ఒకే పరీక్షా విధానం అమలు చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు,ఉర్దూ,ఇంగ్లీషు మీడియంలు సమాంతరంగా నడపాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించాలని, ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బందిని నియమించాలని, కిలోమీటరు పైబడి దూరం నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే మునిసిపల్ పాఠశాలలో పోస్ట్ లు అప్ గ్రేడ్ చేసి,ప్రమోషన్లు ఇవ్వాలని, బదిలీలు జరపాలని,మునిసిపల్ టీచర్ల పీఎఫ్ సమస్యను పరిష్కారించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, కెజిబివి పాఠశాలల్లో 'ప్లస్ 'టూ' తరగతులకు ఇంగ్లీషు,తెలుగు బోధించేందుకు వీలు లేకుండా తొలగించిన టీచర్లను కోర్టు ఉత్తర్వుల ప్రకారం తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా కోశాధికారి బి.చంద్రశేఖర్,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి దావుద్దీన్,ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్,రాయచోటి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా, రాజా రమేష్,వీరబల్లి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగర్జున, అమీనుల్లా, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్రశేఖర్,కోశాధికారి ఆదిల్, లక్కిరెడ్డిపల్లె మండలం ప్రధాన కార్యదర్ రఖీబ్,గుర్రంకొండ మండల నాయకులు నర్సింహారెడ్డి,పెద్దమండెం మండల యూటీఎఫ్ నాయకులు చల పతి, కె.వి పల్లె మండలం ప్రధాన కార్యదర్శి అనిరుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సుబ్బయ్య నివాళులర్పించిన ముక్కా వరలక్ష్మమ్మ



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం చిన్నఓరుంపాడు పంచాయతీ కమ్మపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కొమ్మి చిన్న సుబ్బయ్య నాయుడు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగన నాగేందర్ నాయుడు కావుటూరు గజేంద్రనాయుడు కోటేశ్వర్ నాయుడు ఎన్ నిఖిల్ బత్తిన వేణుగోపాల్ రెడ్డి పోతినేని విజయ నాయుడు వరిగుంటి ధర్మతేజ ఈశ్వర్ నాయుడు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఎద్దుల బండి ఇసుకకు భారీగా పెరిగిన డిమాండ్



రాజంపేట మేజర్‌న్యూస్. రాజంపేటలో ఎద్దుల బండి ఇసుకకు భారీ డిమాండ్ ఉంది. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి రాజంపేటలో ఇసుక సరఫరా ఆగిపోయింది. దీనితో నిర్మాణ దారులు ఇబ్బంది పడుతున్నారు. చివరి దశలో ఉన్న నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు బండి ఇసుకపై ఆధారపడుతున్నారు. అందువల్ల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని బండి ఇసుక రెండు వేల రూపాయలు పైచిలుకు ఉందని నిర్మాణ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకను అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీచేసిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి

మొదటిపేజీ తరువాయి

లోనికి ప్రవేశించి ఈ దుచ్చర్యకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. భూ కబ్జాదారులకు సర్వేయర్లు, వీఆర్వోలు డాటర్ ల్యాండ్స్, 22అ నిషేధిత జాబితాలోని భూములు, పద భూముల వివరాలను పెద్దపెద్ద తిమింగలాలకు సమాచారాన్ని అందజేసి ముడుపులు తీసుకున్నారని ఆరోపణలపై ఆదిశగా కూడా అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## రెవెన్యూ రికార్డులు పకడ్బందీగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

ంవెన్యూ శాఖ అత్యంత కీలకమైందని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రెవెన్యూ అంశాలలో పూర్తి అవగాహన బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన ఇనాం భూముల రిజిస్ట్రేషన్లు, 22(ఎ) భూ సమస్యలు, 2020-23 సంవత్సరంలో జరిగిన పట్టా భూముల వివరాలు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములకు కన్వర్షన్ చేయుట, చుక్కల భూముల సమస్యలు, అసైన్మెంట్ భూముల వివరాలు, తదితర అంశాలపై డివిజన్ల వారీగా ఆర్డీవోలు, తహసిల్దార్ లతో చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, జిల్లాల ఆర్డీవోలు, తహసీల్దారులు, ఆర్ ఐలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను అన్ని రంగాల్లో టాప్-5 లో నిలపాలి

మొదటిపేజీ తరువాయి



కేంద్రాల ద్వారా సజావుగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. వరి, ఇతర రబీలో పండిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో ఔత్సహిక పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహకాన్ని అందిస్తూ ఆయా రంగాల్లో నైపుణ్య శిక్షణతో పాటు, పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు సహకరించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్.. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి.. మండల స్థాయిలో స్థితిగతులను ఆయా అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఏపీఎంఐపీ పీడి రవీంద్రారెడ్డి, డిసిఓ సుభాషిణి, హార్టికల్చర్, సిరి కల్చర్, పశుసంవర్ధక శాఖ, ఫిషరీస్, మార్కెటింగ్, పరిశ్రమలు వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఐ నాగరాజు అవేర్నెస్ ప్రోగ్రాం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సిఐ కె.నాగరాజు చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్ మీద సైబర్ క్రైమ్ మీద అనేక అంశాల మీద అవేర్నెస్ కల్పించారు. దాదాపు ఒకటిన్నర గంట పాటు విద్యార్థులతో చర్చించారు. అట్లాగే ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎంతో వేల కోట్లు డబ్బులు ఖర్చు పెట్టి విద్యార్థులు కొనలేని పరిస్థితుల్లో ఉండి ప్రభుత్వం పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు అన్నారు. మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగినది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు నారా లోకేష్ బాబు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇందిరా గారు సీనియర్ అధ్యాపకులు వేణుగోపాల్, రామాంజనేయులు, జయరాం, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లిని కలిసిన టిడిపి మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి



**వీరబల్లి, మేజర్ న్యూస్** రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గురువారం వీరబల్లి మండల టిడిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి విజయ వాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా ఆయన మండలంలోని స్థితిగతులను తెలియజేశారు మండలంలోని సమస్యలను ఆయనకు విన్నవించినట్లు తెలిపారు ఈ సందర్భంగా స్పందించిన మంత్రి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వం... సభ్యుల జీవితానికి భరోసా



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** జనసేన పార్టీ సభ్యత్వం సభ్యుల జీవితానికి భరోసా అని ప్రొద్దుటూరు జనసైనికులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 4వవిడత క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18 వ తేది నుంచి మొదలై ఈ 28 కి ముగుస్తుందని, కావున ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు, జన సైనికులు, వీర మహిళలు, సభ్యత్వం పొందడం లేదా రెన్యువల్ చేసుకోవడం వలన ప్రమాద భీమాతో కూడిన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకుని ప్రయోజనాలు పొందాలని వివరించారు. ఆసక్తి గల వారు ఈ ఆవకాశని వినియోగించుకోవాలని సూచించారు. ఇది పార్టీ సభ్యత్వము మాత్రమే కాదని, ప్రమాద భీమా, జీవిత భీమాతో కూడిన భద్రమైన భవితవ్యం, భరోసా అన్నారు. సభ్యత్వం కోసం 9290000527, 8309650163, 6303155699 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసైనికులు జిలానీ భాష, రామాజీ ప్రసాద్, విజయ్ కుమార్, సుదీర్, విజయ్ కుమార్, చౌసేన్‌వల్లి పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక ధార్మిక ప్రవచనాలు



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో కవి సామ్రాట్ విశ్వనాథ పురస్కార ఎన్టీ ఆర్ స్మారక అవార్డు గ్రహీత రీడర్ బ్రహ్మశ్రీ పాణ్యం దత్త శర్మ (హైదరాబాద్) వారిచే గురువారం ఆధ్యాత్మిక ధార్మిక ప్రవచనాలు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞాన విశేషాలు ధర్మ అధర్మాల దేవతామూర్తుల మహానుభావుల గొప్పతనాలు చక్కగా భక్తులకు అర్థమయ్యే విధంగా చాలా చక్కగా వివరించారు. ఈ ప్రవచనాలు ఈనెల 25 నుంచి 31 వరకు సాయంత్రం 6 నుంచి 7:30 వరకు ఉంటాయని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.

# బెస్ట్ రోవర్ అవార్డును అందుకున్న రాజారావు



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్** భారత్‌స్కౌట్ గైడ్స్ శిక్షణ ప్రోగ్రాంలో భాగంగా బెస్ట్ రోవర్ అవార్డును ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సం ఘం జిల్లా సెక్రెటరీ చెప్పలి రాజారావు అందుకోవడం జరిగింది. భారత్ స్కౌట్స్ గైడ్స్ ప్రోగ్రాం ఈనెల 19 నుండి 25 వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రోగ్రాం జరిగినది.కడప నగరంలోని శంకరాపురంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో వారం రోజులు పాటు క్యాంపు జరిగినది. ఈ క్యాంపునకు రాష్ట్రంలోని ట్రైనింగ్ మాస్టర్లు ఎంతోమంది హాజరై తన నైపు ణ్యాన్ని టీచర్లకు లెక్చర్లకు పంచడం జరిగినది. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా సందర్భంగా కడప డిఇఓ బండి వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథి గా హాజరైనారు. అనంతరము వారం రోజులు క్యాంపులో పాల్గొన్న లెక్చరర్స్ టీచర్స్‌కు బెస్ట్ రోవర్ అవార్డును డివివిఓ అందజేశారు. ఈ అవార్డుకు ప్రభుత్వ జూని యర్ కళాశాల బాయ్స్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్న రాజారావుకు డిఈ వివో అందజేశారు.

# రేషన్ డీలర్ పంచాయతీ తీర్చేదెవరు..?

## రాజకీయ నాయకులా, అధికారులా?



**కలసపాడు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి రేషన్ డీలర్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకోవచ్చు.. బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం లో 17 రేషన్ షాపులు ఉన్నాయి. అయితే వాటిలో 11 మంది డీలర్ ఉన్నప్పటికీ 6 రేషన్ షాపులకు డీలర్స్ లేకపోవడంతో వీఆర్‌ఏల డ్వాక్రా గ్రూపుల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే టిడిపి అధికారంలోకి రావడంతో గతంలో ఉన్న డీలర్లను తొలగించి తమకు అవకాశం ఇవ్వాలని నియోజకవర్గ ఇన్చార్జిల దృష్టికి వెళ్తున్నట్లు సమాచారం. అయితే వీటి కోసం పెద్ద ఎత్తున పోటీలు పడడంతో ఇన్చార్జ్‌లకు తలనొప్పిగా మారింది..? మరోవైపు ప్రస్తుతం పనిచేస్తున్న డీలర్లు మాత్రం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తమను మార్చవద్దని అధికారులకు విన్నవించుకున్నట్లు తెలుస్తోంది.. అయితే ఈ రేషన్ డీలర్ల పంచాయతీ అధికారులు తీర్చగలరా లేక రాజకీయ నాయ కులు తీరుస్తారా అనే విషయం ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకోవచ్చు.. ఈ పంచాయతీ ఇలా జరుగుతున్నప్పటికీ ఒకవైపు జనసేన పార్టీకి చెందిన కొందరు నేతలు వారి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు జనసేన పార్టీ నాయకులకు కూడా రేషన్ డీలర్,ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు అందే విధంగా చూడాలని అక్కడ విన్నవించుకున్నట్లు తెలుస్తోంది.. వీరి సమస్యను ఎవరు పరిష్కరిస్తారా అని పలువురు చర్చించుకుంటున్నారు.. రేషన్ డీలర్ల సమస్యలను అధికారులు పరిష్కరిస్తారో రాజకీయ నాయకులు పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే..

# కలెక్టర్ శివశంకర్‌ని కలిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** శ్రీబ్రహ్మపథం స్వామి డాక్టర్ శ్రీకృష్ణమాచార్యులు పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు శివశంకర్ లోతేటిని గురువారం కడప కలెక్టరేట్‌లో కలిసి దుశ్శాలువాతో సన్మానించిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారి చిత్ర పటాన్ని బహూకరించి, మొక్కను అందించడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులకు 39 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్, నేత్ర సేకరణ, కోవిడ్ విపత్తుల లో ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది.

# మన సంస్కృతి ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్సవం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** మన సంస్కృతి ఆధ్వర్యంలో ప్రపంచ జానపద కళా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 5వ తేదీ సోమ వారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో జానపద ఉత్సవాలు నిర్వహిస్తున్నామని గౌరవ సలహా మండలి సభ్యులు, జానపద కళల పరిశోధకులు విద్వాన్ డాక్టర్ రామముని రెడ్డి పేర్కొన్నారు . గురువారం స్థానిక గీతాశ్రమంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 5వ తేదీన ప్రపంచ జానపద కళా దినోత్సవం సందర్భంగా జానపద ఉత్సవాలను స్థానిక అగస్త్యేశ్వరాలయంలో, ఆలయ ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ శంకర బాలాజీ ప్రారంభిస్తారని వివరించారు. కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వరుణ దేవుని ప్రత్యేక పూజలు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** పులివెందుల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం 20వ రోజు చేరిన విరాట పర్వ పఠనం వరుణ దేవుడు కరుణించి వర్షం కురువాలని ఈ యజ్ఞం చేపట్టారు. గురువారం మధ్భగీత ధర్మప్రచార ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆగష్టు 4 వరకు విరాటపర్వం పఠనం కొనసాగ నున్నది గురువారం గీతామందిరం శ్రీ రాఘవరెడ్డి కె కె కొట్టలా సర్పంచ్ శ్రీ రంగనాదం విరాట పర్వం పఠనం వ్యాఖ్యానం చేశారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

## డాక్టర్ వినోద్ కుమార్



రామాపురం మేజర్ న్యూస్: ప్రస్తుత సీజన్లో అంటువ్యాధులు ప్రబల కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ చీకటి వాండ్ల పల్లెలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జ్వరాలు ప్రబలి అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వారికి చికిత్సలు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు ఉండాలని కాంచిన వేడి నీళ్లు వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇల్లు తిరిగి మురికి కుంటల్లో బ్లీచింగ్ పౌడర్ శానిటైజర్ చల్లి స్థానిక ప్రాథమిక పాఠశాలలో కూడా అనారోగ్య పరిస్థితులలో విద్యార్థులకు రక్త పరీక్షలు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని మధ్యాహ్న భోజనం సక్రమంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు వైద్యాధికారి సూచించారు. రాత్రిపూట ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని ఆయన సూచించారు. గ్రామంలో సుమారు 40 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 10 మంది జ్వరాల బారిన పడినట్లు ఆయన తెలిపారు. జ్వరం ఉన్నవారికి ఆరోగ్య పరీక్ష లు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ



**వీరబల్లి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య పుస్తకాలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ అజంతుల్లా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు బయట కొనాలన్న ఎక్కువ ధరతో కొని చదువుకోవలసి వస్తుంది. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన పాఠ్య పుస్తకాలను జాగ్రత్తగా ఉంచుకొని సక్రమంగా చదువుకోవాలన్నారు. మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ రఘురామయ్య అధ్యాపకులు భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్, రమేష్ రాజు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# టైక్వాండో పోటీలలో బంగారు పతకం కైవసం చేసుకున్న జగదీశ్వర్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఇంటర్నేషనల్ టైక్వాండో టోర్నమెంట్ ఛాంపియన్షిప్ పోటీల లో మదనపల్లికి చెందిన విద్యార్థి రామిశెట్టి జగదీశ్వర్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈనెల 21వ తేదీన ఆదివారం పాండిచ్చేరిలో ఇండియా వర్సెస్ మలేషియా మధ్య చాంపియన్షిప్ పోటీలు జరిగాయి. అందులో భాగం గా మదనపల్లి ఈషా స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థిగా పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రామిశెట్టి జగదీశ్వర్ గతంలోను జాతీయ, అంతర్జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ టైక్వాండో పోటీలలో పాల్గొని పతకాలు సాధించారు. ఇప్పటికే ఢిల్లీ వేదికగా జరిగిన పోటీల్లోను 24 దేశాల నుండి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి బంగారు పతకం సాధించాడు. త్వరలో మలేషియాలో జరగబోయే ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ కి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగాజగదీశ్వర్ తండ్రి నాగరాజు మాట్లాడుతూ తన బిడ్డ విజయానికి సహకారం అందించిన కళాశాల అధ్యాపకులతోపాటు ఈషా స్పోర్ట్స్ అకాడమీ కోచ్ కు అభినందలు తెలిపారు. కాగా పాండిచ్చేరి టైక్వాండో టోర్నమెంట్ ఛాంపియన్షిప్ పోటీలలో మదనపల్లికి చెందిన ఈషా స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు నాలుగు బంగారు పథకాలు,మూడు వెండి పథకాలు,ఎనిమిది కాంశ్య పథకాలను కైవసం చేసుకొని ప్రశంసలు అందుకోవడం జరిగింది. దాదాపు 6 మంది ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ కి ఎంపిక కాగా 15 మంది విద్యార్థులు ఈ టోర్నమెంటులో పాల్గొనగా 12 మంది విద్యార్థులు వాల్మీకి పురం ప్రభుత్వ గురుకుల పాఠశాలకు చెందిన అమ్మాయిల్లో ముగ్గురికి గోల్డ్ మెడల్ ముగ్గురికి సిల్వర్ మెడల్స్ వరించాయి.

# కబ్జాకు గురైన వేల ఎకరాల భూములను ప్రభుత్వము స్వాధీనం చేసుకోవాలి

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి - కబ్జాకు గురైన భూములపై జ్యుడీషియల్ఎంక్వయిరీ చేయాలి.
నకిలీ పట్టాలు పై చర్యలు తీసుకోవాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

**బద్వేలు, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గంలో అక్కింగుండ్ల పొలం మొదలుకొని అట్లూరు వరకు ప్రభుత్వ భూములు దాదాపు 30 వేల ఎకరాలు కబ్జాకు గురైనటువంటి భూములను స్థలాలను పేదలను పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారుల ప్రోత్బలంతో కబ్జాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు కబ్జాకు పాల్పడిన వారిపై వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై సిబిసిఐడి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. గురువారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయం నందు సిపిఐ ఏరియా సమితి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ ఆఫీస్ దగ్గర నుండి ఆర్డీవో కార్యాలయం వరకు వేలాది మందితో ర్యాలీగా వచ్చి ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిగాలి చంద్ర మాట్లాడుతూ పేదలకు రెండు సెంట్లు స్థలాన్ని ఆక్రమించుకుంటే కేసులు పెట్టే వారిని ఇబ్బంది పరిచే రెవెన్యూ యంత్రాంగం మరి వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించాడు. సి కొత్తపల్లి పొలంలో, గోపవరం మండలం బేతాయపల్లి పంచాయతీ గ్రామ పొలం లోని బలిసిన బడా భూస్వాములు, సి కొత్తపల్లి రెవెన్యూ వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి, బేతాయపల్లి విఆర్ఓ వెంకటేశ్వర్లు అండదండలతో ఎకరాలకు ఎకరాలు ఆక్రమణ చేసుకొని కంచెలు వేసి చెట్లు నాటుకొని అమ్ముకుంటూ ఉంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన పేర్కొన్నాడు. బద్వేల్ పట్టణం గోపవరం గ్రామ పొలం సర్వేనెంబర్ 953, 954, 955 ఎన్జీవోలకు కేటాయించిన స్థలాలను, పబ్లిక్ పర్పస్ స్థలాలలో ఒక్కొక్కరు ఏదేచ్ఛగా ఐదు సెంట్లు పది సెంట్లు ఆక్రమించుకుని కాంపౌండ్ వాల్ కట్టుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్నప్పటికీ ఆ నిర్మాణాలను దేవుడి పేరుతో చర్చిలకు గుడులకు, బడులకు, మసీదులకు అని ప్రభుత్వ స్థలాలు, పబ్లిక్ పర్పస్ స్థలాలు ఆక్రమిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం రెవిన్యూ అధికారుల చేతగాని తనమన్నారు. రాత్రికి రాత్రి ప్రభుత్వ భూములను ప్రభుత్వ స్థలాలను కంచెలను వేసుకొని చెట్లు నాటుకొని ప్రహరీ గోడలు కట్టుకొని స్వాధీనం చేసుకున్నప్పటికీ చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు కాశినాయన మండలం ఆకెంగుండ్ల మొదలుకొని అట్లూరు వరకు చేసినటువంటి కబ్జాలను నెగ్గు తేల్చాలని లిఖితపూర్వకంగా భారత కమ్యూనిస్టు పార్టీ వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఏదేచ్ఛగా నకిలీ పట్టాలు సృష్టించుకుని కబ్జా చేస్తున్నప్పటికీ చెన్నంపల్లె గ్రామ పొలం సర్వే నెంబరు 1779 లో వందల ప్లాట్లు లక్షలకు అమ్ముకున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు పేదల గుడిసెలను కూల్చలనుకోవడం దారుణమన్నారు. కబ్జా కు గురైన భూములు అలాగే కాశినాయన మండలంలోని సావిశెట్టిపల్లి, బసనపల్లె గ్రామాలలో కబ్జాదారులు బినామి పేర్ల మీద రెవెన్యూ రికార్డులు పొందారు. ఈ సర్వేనెంబర్లలో 55, 106, 121, 130, 132, 133, 138, 141, 142, 143, 144, 145, 146, 147, 150, 151, 152 హైదరాబాదుకు చెందిన శ్రీనివాసరెడ్డి అనే



వ్యక్తి 250ఎకరాలు బినామి మీ పేర్లతో నకిలీ పట్టాలు పుట్టించి ఆన్లైన్ చేయించుకున్నారు. కలసపాడు మండలం రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దళిత లబ్ధిదారులకు 150 ఎకరాలు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పట్టాల మంజూరు చేయగా ఆ భూములను లబ్ధిదారులకు చూ పించకుండానే వైసీపీ నాయకులైన ముద్దం గురివిరెడ్డి, పురుషోత్తమ రెడ్డి, రామకృష్ణారెడ్డిలు బినామీ పేర్లతో పట్టాలు చేయించుకొని ఆ భూమిని కబ్జా చేసి చుట్టు కంచెలు వేశారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పంచాయతీలో 1010, 1011 సర్వే నెంబర్లలో రెవెన్యూ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. గోపవరం మండలంలో మడకలవారిపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్లు 953, 954, 957/2 లో ఎన్జీవోలకు కేటాయించిన స్థలాల్లో నకిలీ పెట్టాలు సృష్టించి కోట్లాది రూపాయలకు అమ్ముకున్న వైసిపి నాయకులు. బేతాయపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్లు 1565, 1563లో భూముల అన్యాక్రాంతమయ్యాయి. అట్లూరు మండలం కమలకూరు, నల్లయిపల్లె, ముత్తుకూరు గ్రామాలలో సుమారు 400 ఎకరాల భూమిని కబ్జా చేసిన వైసిపి నాయకులు పై తగు చర్యలు, రెవెన్యూ అధికారులపైన జ్యుడీషియల్ విచారణ చేసి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలా కాదు కూడదని పెద్దలను వదిలి పేదల దగ్గరికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పి. వి రమణ, రవి కుమార్, విజయమ్మ, కేశవ, పెంచలయ్య, భగత్ సింగ్ కాలనీ కన్వీనర్ బి.అనిల్, బద్వేల్ సిపిఐ నియోజకవర్గ పార్టీ నాయకులు నాగసుబ్బయ్య, సుబ్బారెడ్డి, ఏసన్న, ఓబులమ్మ, వెంకటయ్య, సలోమి కుమారి, ఓబులేసు, సిపిఐ మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేలు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాలలో కూబింగ్

మొదటిపేజీ తరువాయి

కూంబింగ్ నిర్వహిస్తున్నామని అటవీ ప్రాంతంలో ఎక్కడ స్మగ్లింగ్ ఆనవాళ్లు కల్పించలేదని ఇటువంటి తనిఖీలు మరి కొన్ని రోజులు కొనసాగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఫ్లేయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఆర్ ఓ, నయీమ్ ఆలీ, డిప్యూటీ రేంజర్ ఓబులేసు ఫ్లేయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఎస్ ఓ నాగరాజు, గొల్లపల్లి బీట్ ఆఫీసర్ పెంచల రెడ్డి బేస్ క్యాప్ సిబ్బంది ప్రొడక్షన్ వాచర్లు పాల్గొన్నారు

# వీఆర్ఏలకు నైట్ వాచ్ మెన్ డ్యూటీ ఆదేశాలను రద్దు చేయాలి

వీఆర్ ఏల యూనియన్ గౌరవాధ్యక్షులు మనోహర్

కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్: కడప వైయస్సార్ జిల్లా కడప డివిజన్ పరిధిలోని సిద్ధపటం మండలంలోని ఎమ్మార్వో వీఆర్ఏలను నైట్ వాచ్ మెన్లగా చేయమని చెప్పడం దుర్మార్గమని, అలాంటి ఆదేశాలను రద్దు చేయాలని వీఆర్ఏ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కాలంలో వీఆర్ఏలు చేసిన పాత్ర గొప్పదని తెలిపారు. అయినప్పటికీ చాలామందికి ఎన్నికల కాలంలో పనిచేసిన వారికి డబ్బులు రాలేదని ఆయన విమర్శించారు. అంతేకాకుండా ఇప్పుడు సిద్ధవటం మండలంలోని ఎమ్మార్వో వీఆర్ఏలను కచ్చితంగా వాచ్మెన్‌గా చేయగలిగితేనే, లేకపోతే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని భయభ్రాంతులకు గురి చేయడం అన్యాయమని తెలిపారు. వాళ్ళకి ఇచ్చే జీతం చాలా తక్కువ అర్హులైనవారిని వాచ్‌మెన్, అటెండర్, డ్రైవర్స్ వీఆర్ఓ తదితరులుగా ప్రమోషన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది కానీ ఇవ్వలేదని వాచ్‌మెన్‌ల గా చేయాలని ఇచ్చినటువంటి ఆర్డర్సను సిద్ధవటం ఎమ్మార్వో వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు .ఈ విషయాలన్నిటి పైన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

యువతను చైతన్య పరచడం అభినందనీయం



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు గురువారం యువతను చైతన్య పరిచేందుకు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య ముద్రించిన ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించు కోవడం లో యువత భాగస్వామ్యం కావాలని (జి ఆర్ ఎస్ వై ఎఫ్) యువతను చైతన్యం చేయడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర కార్యదర్శి డి.ఎం ఓబులేసు యాదవ్ తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలి



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : స్వయం సహాయక సంఘంలో ఉండే ప్రతి పేద మహిళ కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సీఎంఆర్ పల్లె యూనియన్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారము మండల పరిధిలోని బోడెద్దులపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సభ్యులతో నారి శక్తి, ముద్ర రుణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారీ శక్తి, ముద్ర రుణాలను పొందడమ్ తో పాటు ఆర్థిక అభివృద్ధి పొందాలన్నారు. లబ్ధిదారులు స్వయం సహాయక సంఘ సభ్యులు చిన్న చిన్న కుటీర పరిశ్రమలు పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ముద్ర రుణాలను లక్ష నుండి 10 లక్షల వరకు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అనంతరం ఫీల్డ్ ఆఫీసర్ సాయికుమార్ మాట్లాడుతూ లబ్ధిదారులు పొందిన రుణాలను ప్రతినెలా క్రమం తప్పకుండా సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి, స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి పాటుపడాలనిఆయన అన్నారు. అనంతరం ఆర్డీవో భవ్య మాట్లాడుతూ బ్యాంక్ అందించే రుణాల ద్వారా కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చునని అన్నారు. బ్యాంకులో పొదుపు చేసుకోవడం వల్ల ఆర్థిక అభివృద్ధి పొందవచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పి చక్రపాణి,స్వయం సహాయక సంఘ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రక్తదానం చేయడం అభినందనీయం

సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి




చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : రక్తదానం చేయడంలో పురుషుల కాకుండా మహిళలు కూడా రక్తదానం చేయడం అభినందనీయమని సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి అన్నారు. కడప స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త వారోత్సవాల్లో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆమె మాట్లాడుతూ ఇప్పుడున్న రక్తం కొరతను తెలుసుకొని రక్త వారోత్సవాల్లో భాగంగా వివేకానంద ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నందు పుణ్యకార్యమైన రక్తదానా శిబిరం నిర్వహించడం అభినందించారు. మరో అతిథిగా విచ్చేసిన వైవియూ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే ఆరోగ్యకరంగా ఉండే 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు కలిగి 45 కేజీల బరువుతో 12 పాయింట్లు హిమోగ్లోబిన్ ఉన్న , యువతీ యువకులు, పెద్దలు ఎవరైనా రక్తదానం చేస్తే ఎన్నో గొప్ప ఆరోగ్య లాభాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రక్తం యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని సంవత్సరానికి రెండు, మూడు సార్లు మా కాలేజీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని మరియు రక్త వారోత్సవాలు అని ఒక మహత్తర కార్యాన్ని ముందుకు తీసుకెళుతున్న స్వచ్ఛంద సేవా సంస్థలపై హర్షం వ్యక్తం చేశారు. రక్త వారోత్సవాల్లో భాగంగా మహిళలు మాకేం అవసరం, మేము ఎక్కడ ఇవ్వగలం, మేమే ఇబ్బందులు పడుతుంటామని అనుకోకుండా ప్రాణ దానం చేయడానికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని జె.బి.వి.ఎస్. ధి ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సంస్థ సభ్యులైన కాశి, సుస్మిత, హర్షిత, ఈశ్వరయ్య మహిళా రక్తదాతలు పాల్గొన్నారు.

## పాస్ పోర్ట్ పోయినది

మినుకు సుగుణమ్మ W/O. లేట్ మినుకు మనోహర్ అను నాయొక్క T35 05012 నెంబర్ గల పాస్ పోర్ట్ 18-07-2024 తేదిన నా స్వగ్రామం మైలపల్లి నుండి చిట్వేల్ వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. కావున ఆచూకీ తెలిసినవారు క్రింది నెంబర్‌కు సమాచారం అందించగలరు. ఫోన్:9848762660

# దేవాదాయ భూముల వేలంలో వివాదం

మైలవరం మేజర్‌న్యూస్ మండల పరిధిలోని పెద్దకొమెర్ల గ్రామంలో ఇటీవల 22వ తేది దేవదాయ శాఖకు సంబంధించిన జరిగిన భూముల వేలం పాటతో అధికారులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలికినట్లు విశ్వసినీయ సమాచారం. వేలంలో మొత్తం నగదును అధికారులు వసూలు చేయకుండానే చేతివటం ప్రదర్శించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పెద్దకొమెర్ల గ్రామంలో చెన్నకేశవ స్వామి, ఈశ్వర స్వామి ఆలయాలకు సంబంధించిన 70 ఎకరాల భూమికి వేలం నిర్వహించారు. వేలంపాట పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించాల్సి ఉన్న వేలంపాట దక్కించుకున్న మొత్తం కాకుండా తక్కువ డబ్బులను కట్టించుకున్నారని గ్రామ సర్పంచ్ సారెడ్డి రామసుబ్బమ్మ ఆరోపించారు. గ్రామంలో మొత్తం 10 లక్షల 80 వేల రూపాయలు వేలంపాడారని, చెన్నకేశవ స్వామి ఆలయానికి 1,76,000, ఈశ్వర స్వామికి లక్ష 45 వేల రూపాయలు మాత్రమే అధికారులు అధికార పార్టీ నాయకులు నుంచి వసూలు చేసుకున్నారని పేర్కొన్నారు. వేలం వేసే ముందు వారు ప్రచురించిన కరపత్రాలలో కూడా వేలం ముగిసిన వెంటనే పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించాలని షరతులు విధించారని ఇప్పుడు మాత్రం అధికార పార్టీ నాయకులు ఎంత డబ్బు ఇస్తే అంత తీసుకొని వెళ్ళిపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై దేవదాయ శాఖ ఈవో విశ్వనాథ్ రెడ్డిని వివరణ కోరగా. తక్కువ డబ్బులు చెల్లించిన మాట వాస్తవమేనని 15 రోజుల్లో మొత్తం నగదు చెల్లిస్తామని వేలంపాటలో వేలంపాట దక్కించుకున్న వారు చెప్పారన్నారు.

# ఫసల్ భీమా పాత పద్ధతిలో అమలు చేయాలి

### వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రైతులు సాగు చేస్తున్న తమ పంటలకు పిఎం ఫసల్ భీమా పథకాన్ని పాత పద్ధతిలో అమలు చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్. మస్తాన్ రెడ్డి కోరారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వివిధ హామిలు ప్రకటించిందని, అందులో ఫసల్ భీమాను పాత పద్ధతిలో అమలు చేస్తామని, ఇన్సూరెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు వివరించారు. రైతులు బ్యాంకులో రెన్యూవల్ చేసుకున్న వారికి ఫసల్ భీమా కింద జులై 31 లోగా ప్రీమియం చెల్లించేవారన్నారు. ఆగస్టు 15 తేదీ లోపు వర్షాలు రాకపోతే పంట పెట్టకపోతే పిఎం ఫసల్ భీమా కింద రూ. 8250 చొప్పున మంజూరు అవుతుండేదన్నారు. ఆ విధంగా తిరిగి పాత పద్ధతిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలెప్పుడు?

### తల్లికి వందనం పథకానికి వెన్నుపోటు

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన కారణమైన సూపర్ సిక్స్ పథకాలు ఎప్పటి నుండి అమలవుతుందో? అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 43 రోజులైందని, కేవలం సామాజిక ఫించన్ పథకం మాత్రమే అమలైందన్నారు. మిగిలిన పథకాలు ఎప్పటి నుండి అమలవుతాయే కూడా కూటమి ప్రభుత్వం చెప్పలేదన్నారు. అలాగే తల్లికి వందనం పథకానికి సంబంధించి కూటమి ప్రభుత్వం పదేపదే మాట తప్పుతుందన్నారు. ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అని మేనిఫెస్టోలో చెప్పిందన్నారు. జులై 9న విడుదల చేసిన జీఓ 29 మేరకు విధ్యార్థికి బదులు తల్లికి అని పేర్కొన్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయని, స్పందించిన ప్రభుత్వం పొరపాటు జరిగింది, ప్రతి విద్యార్థికి ఇస్తామన్నారు. ప్రస్తుతం తల్లికి వందనం వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామని మోసం చేసిందని మండిపడ్డారు. ఈ పథకాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేయాలని, మిగిలిన సూపర్ సిక్స్ పథకాలు ఎప్పటి నుండి అమలవుతాయే స్పష్టతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పచ్చదనాన్ని పెంచండి ప్రాణాలను కాపాడండి



మైదుకూరు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని మైదుకూరులో లిటిల్ స్కాలర్స్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని గో గ్రీన్ సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు పురవీధులలో ర్యాలీ నిర్వహించారు .ప్రజలకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆక్సిజన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ కరోనా సమయంలో ఆక్సిజన్ అందక మరణించిన వారిని ఎంతమందినో చూశామని కాబట్టి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని విద్యార్థులు మొక్కలను చేత పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. మానవ మనుగడను కాపాడడంలో చెట్లు ఎంతో ప్రాముఖ్యతను పోషిస్తున్నాయని తెలిపారు. కొందరు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అడవులలోని చెట్లను నరకడం ద్వారా కాలుష్యం పెరిగిపోయిందన్నారు. తద్వారా మనకు సకాలంలో వర్షాలు పడకపోవడం గాలిలోని కార్బన్డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను అందించడంలో విఘాతం కలగడమేకాకుండా ఓజోన్ పొర దెబ్బ తినడంతో సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమికి తగలడంతో భూమి మీద ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగి ఎండలు అధికమవుతున్నాయని తద్వారా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పుట్టిన ప్రతి వ్యక్తి ఒక చెట్టును నాటే విధంగా సంకల్పం చేసుకొని భావితరాలను కాలుష్యం నుండి రక్షించడానికి తమ వంతుగా కృషి చేయాలని తెలిపారు. అడవుల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ అడవులలో ఎలా నాశనం అవుతున్నాయో చిన్న నాటక రూపంలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకున్నది. పాఠశాల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని ప్రతి సంవత్సరం జూలై 25వ తారీఖున ఒక చెట్టును నాటడమే కాకుండా దానిని సంరక్షించి పెంచి పెద్ద చేసే బాధ్యతను తీసుకొని చెట్లను పోషించాలని సూచించారు.పర్యావరణాన్ని పరిరక్షితంలో తమ పాఠశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# హ్యాండ్ బాల్ క్రీడకు చోటు కల్పించండి

### జిల్లా కలెక్టర్, జేసీకి హ్యాండ్ బాల్ అసోసియేషన్ వినతి



కడప స్పోర్ట్స్ మేజర్ న్యూస్: కడప జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలో హ్యాండ్ బాల్ క్రీడకు చోటు కల్పించాలని జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లయన్ కె. చిన్నపరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివప్రసాద్ కోరారు. గురువారం కడప నగరంలోని జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ శివశంకర్ లోతేటి , జాయింట్ కలెక్టర్ అతిథిసింగ్ ను వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు హ్యాండ్బాల్ క్రీడకు సంబంధించిన స్థలకేటాయింపు విషయమై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ క్రీడామైదానంగా ఉన్న డీఎస్ఏ మైదానంలో హ్యాండ్బాల్ క్రీడకు చోటు కల్పించాలని కోరారు. గత 25 సంవత్సరాలుగా కడప నగరంలో హ్యాండ్బాల్ శిక్షణ సాగుతోందని, గతంలో హ్యాండ్బాల్ అకాడమీ సైతం ఇదే మైదానంలో నిర్వహించా రన్నారు. హ్యాండ్బాల్ అసోసియేషన్ సైతం ఎంతో చురుగ్గా క్యాంపులు నిర్వహిస్తూ ఉందన్నారు. ఇలాంటి తరుణంలో హాకీ కోర్టు నిర్మాణం పేరుతో హ్యాండ్బాల్ క్రీడకు మైదానంలో చోటు లేకుండా చేశారని విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని హ్యాండ్బా ల్ అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో హ్యాండ్బాల్ సీనియర్ క్రీడాకారుడు నాగేంద్ర తదితరులు ఉన్నారు

# ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి

### అడిషనల్ కమిషనర్ రాజేష్ చంద్రం



**కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** ప్రతి కార్మికుడు యూనిఫామ్ పాటు వారికి కేటాయించిన పనిముట్లను ధరించాలని ఒక నగరం అడిషనల్ కమిషనర్ రాజేష్ చంద్రం పేర్కొన్నారు. మార్నింగ్ విజిట్ లో భాగంగా గురువారం అయన చెన్నూరు బస్టాండ్ కృష్ణ సర్కిల్ మాసాపేట సర్కిల్ ఉక్కాయిపల్లి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ మరియు వినాయక నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో సంబంధిత శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా చెన్నూరు బస్టాండ్ వద్ద శానిటేషన్ విభాగ పారిశుద్ధ కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. కార్మికులకు కేటాయించినటువంటి యూనిఫామ్ వారి పనిముట్లను తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.అనంతరం కృష్ణ సర్కిల్ వద్ద నుండి మాసాపేట సర్కిల్ వరకు జరుగుతున్నటువంటి పారిశుద్ధుల పనులను పరిశీలించారు. అక్కాయిపల్లి నందు ఉన్నటువంటి గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలిస్తూ అక్కడ జరుగుతున్నటువంటి సిగ్గేషన్ను సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, తడి చెత్త మరియు పొడి చెత్త వేరువేరుగా సెక్రిగేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అక్కడ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం అక్కడికి వచ్చినటువంటి క్లాప్ వాహనాల బరువు యొక్క వివరాల పట్టికలను పరిశీలించారు అదేవిధంగా ప్రతిరోజు క్లాప్ వాహనాలు మూడు ట్రిప్పులు తప్పనిసరిగా తిరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. వినాయక నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నందు పరిశీలిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని అక్కడికి వచ్చినటువంటి వాహనాల నందు చెత్త సెగరిగేషన్ జరిగేలా చర్యలు తీసుకుంటూ ప్రతి వాహనము కూడా వారికి కేటాయించిన ప్రాంతాలను తప్పనిసరిగా తిరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగా అధికారులకు ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు.

# దళిత అధికారులను బెదిరించడం తగదు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల పాక వినోద్‌కుమార్



కడప సిటి మేజర్ న్యూస్: గ్రేటర్ రాయలసీమ సంఘం పేరుతో ప్రభుత్వ శాఖల్లోని దళిత అధికారులను బెదిరించడం తగదని రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి తాళ్ల వినోద్ కుమార్ అన్నారు గురువారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారు ఆంజనేయులు గత చరిత్ర ఏమిటో అందరికీ తెలుసన్నారు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే దళిత అధికారులు టార్గెట్ చేసి బ్లాక్ మెయిల్ కు పాల్పడడం మంచి పద్ధతి కాదన్నారు ప్రజా సంఘాల పేరుతో ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూపు సృష్టించి బ్లాక్ మెయిల్ కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకోవడం శోచనీయమన్నారు తనకు ఎక్కడైనా రెండు సెంట్లు స్థలం ఉంటే మీకు రాసిస్తానని చెబుతున్న ఆంజనేయులుకు నగరంలోని ఆర్కే నగర్, ఎల్ఎం కాలనీ, బద్వేలుతోపాటు ఇతర అనేక ప్రాంతాల్లో భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు తమకు ఉన్న సమాచారం మేరకు 40నుంచి 50 ఎకరాలు ఆయన బినామి పేర్లపై ఉందన్న విషయంపై తమకు పూర్తి సమాచారం ఉందన్నారు. ఇప్పటికైనా బ్లాక్ మెయిల్ పనులకు స్వస్తి పలకాలని సూచించారు ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రామాంజి ఇమ్మానియేలు, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొట్టం సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసు బ్బయ్య, బి సి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వై గోపాల్, రాష్ట్ర కోశాధికారి ఎస్ ఆంజనేయులు, పలువురు దళిత నేతలు పాల్గొన్నారు

# పవర్ టిడిపి ది, పెత్తనం వైసిపి ది

మొదటిపేజీ తరువాయి

సహకరించేలా మాట్లాడుకోవడంతో సొంత పార్టీలో కొన్ని ప్రాంతాలలో తెలుగు తమ్ముళ్లే ప్రతిపక్ష కార్యకర్తల పరిస్థితి ఎదుర్కొంటున్నారు. మరి టిడిపి కార్యకర్తలకు నాయకులకు అధిక ప్రాధ్యాన్యత ఇచ్చేందుకు వలసలను ప్రోత్సహించవద్దు అని చెప్పిన టిడిపి అధినేత మాటలు చెల్లుబాటు అవుతున్నాయో లేదో తెలియదు కానీ క్రింది స్థాయిలో మాత్రం పేరుకి పవర్ టీడీపీ ది అయినా, పెత్తనం మాత్రం ఇన్ డైరెక్ట్ గా వైసిపి నాయకులే కొనసాగిస్తున్నారు అన్నది ముమ్మాటికి సత్యం.

### ఒక్క నెలకే తెలుగు తమ్ముళ్ల అసహనం

అధికారంలోకి వచ్చి ఒక్క నెల కే కొన్ని నియోజకవర్గాలలో తెలుగు తమ్ముళ్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పనిచేసి టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తాము ప్రతిపక్షంలో ఉన్నామని ఫీలింగ్లో బతుకుతున్నామని, నాయకుల మధ్య ఉన్న లుకలుకలు, వలస నాయకుల పెత్తనాలతో తాము ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు కూడా అలాగే వ్యవహరిస్తున్నారని, భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చామని సంతోషం ఒక్క నెల కూడా లేకుండా ఇంతలోనే వైసీపీ నుంచి వలస నాయకులను ప్రోత్సహిస్తూ, ఎన్నికల ముందర వచ్చిన నాయకులు పెత్తనం చేయడం, అందుకు చాలామంది నియోజకవర్గ నాయకులు కూడా మద్దతు పలుకుతుండడం నిజమైన టిడిపి కార్యకర్తలకు మింగుడు పడడం లేదు. ఒక్క టిడిపి నాయకులే కాకుండా జనసేన బీజేపీ నాయకులకు కూడా చాలా ప్రాంతాలలో ఇదే పరిస్థితి ఎదురవుతుందని, మొన్నటి వరకు వైసీపీలో పెత్తనం చేసిన వారు ఇప్పుడు టిడిపిలోకి వస్తు ఇక్కడ కూడా పెత్తనం చేస్తూ కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం చూస్తుంటే భవిష్యత్తులో పక్కా ప్రణాళికతో టిడిపిని ఆక్రమించుకునేందుకు సిద్ధమవుతున్నారని, ఇప్పటికైనా అధిష్టానం స్పందించి నిజమైన టిడిపి కార్యకర్తలకు, నాయకులకు సముచిత స్థానం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

### జె సీ ప్రభాకర్ రెడ్డిని చూసి నేర్చుకోండి

తాడిపత్రి వైసీపీ నాయకులు జెసి ప్రభాకర్ రెడ్డిని చూసి ఇతర టిడిపి నాయకులు నేర్చుకోవాలని, అవసరాన్ని బట్టి పార్టీలు మారే వారిని విసిరి ఇంటి బయట వేసిన ప్రభాకర్ రెడ్డి మాదిరే ప్రతి ఒక్కరు అవకాశవాద నాయకులను బయటికి గెంటేయాలని పలువురు తెలుగు తమ్ముళ్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అవసరానికి పార్టీలు మారుతూ వైసిపి ల ఉన్నప్పుడు టిడిపి పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ఆహ్వానించి తెలుగుతమ్ముల మనోభావాలను దెబ్బతీయ వద్దని పలువురు కోరుతున్నారు. నాయకులకు ఏమి కాదని సామాన్య కార్యకర్తలే ఎక్కడైనా నష్టపోతారని, మరి కార్యకర్తల పార్టీగా ఉన్న టిడిపిలో కార్యకర్తలకు సమిచితసనం లభించాలంటే పార్టీ కోసం కష్టపడ్డ వారికి మాత్రమే సముచిత స్థానం కల్పిస్తే బాగుంటుందని, అలా కాకుండా వైసీపీలో దోచుకుని, దాచుకునేందుకు టిడిపిలోకి వచ్చే నాయకులను ఆహ్వానిస్తే వారి వల్ల ఇబ్బంది పడిన వారికి ఎవరు సమాధానం చెబుతారని, కావున వలసలను ప్రోత్సహించకుండా, కబ్జాదారులను ఆహ్వానించకుండా తెలుగు తమ్ముళ్లకు మంచి చేయాలని పలువురు కోరుతున్నారు.



# ప్రారంభమైన నరసింహా స్వామి పాదాల ఆలయపనులు



చిట్వేలి, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం భాకరాపురంకు మూడు కిలోమీటర్ల దూరంలో తిమ్మాయిపాలెం క్రాస్ రోడ్డు వద్ద వెలసిన పెంచల నరసింహస్వామి పాదాల గుడి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాదాలకు గుడి నిర్మించి లాని సంకల్పించడం చాలా గొప్ప విషయము ప్రాచీన కాలంలో కాలినడకన పెంచల కొనా కు బయలుదేరిన భక్తులు ఇక్కడ ఓ గుట్టపైన పెంచల నరసింహ స్వామి పాదాలు వెలసినాయి ఆ పాదాల దగ్గరికి వెళ్లి భక్తులు తమ కోరికలు కోరితే కోరికలు తీరుతాయని ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు నమ్మకం విద్యార్థులు కూడా పరీక్షల రాసే సమయంలో తమకు సంబంధించిన ప్యాడు పెన్ను మొదలుకు సామాగ్రిని పాదాల చెంత ఉంచి తిరిగి వెళ్లి రాసేవారు ఆ చుట్టుపక్కల ప్రాంతాల బర్రెలు కాపరులు ఎప్పుడైనా తప్పిపోయినప్పుడు స్వామి పాదాల దగ్గరికి వెళ్లి వారు నమస్కరించి వాటి గురించి తమ మనసులో తలుచుకుంటే వెంటనే అవి వారు వెళ్ళిన ప్రదేశంలోనే కనపడేవని అక్కడి ప్రజల చర్చించుకుంటూ ఉంటారు గుడి నిర్మాణానికి ఎవరైనా విరాళాలు ఇవ్వవలసిన దాతలు తమకు తోచిన సహాయం చేయ వచ్చు అని ఆలయ ధర్మకర్తలు తెలియజేస్తున్నారు ఎంతో చరిత్ర గలిగిన ఈ దేవాలయాన్ని పునర్ నిర్మించుకునే అవకాశం దేవాలయ నిర్మాణంలో పాలు పంచుకోవాలని దేవాలయ నిర్మాణము పూర్తి అయ్యే దానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలయ ధర్మకర్తలు తెలియజేస్తున్నారు రాసూరుపల్లి రోశయ్య కుమారుడు వెంకటసుబ్బయ్య దేవాలయ నిర్మాణ పనులు పర్యవేక్షిస్తూ తొందరగానే పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాడు అందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పూర్తి సహకారం అతనికి అందించి నిర్మాణ పనులు పూర్తిగా పూర్తి అయ్యేటట్లు చేస్తే బాగుంటుందని పెద్దలు తెలియజేస్తున్నారు

# బిజెపివిప్‌గా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు రూరల్, మేజర్న్యూస్: జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి భారతీయ జనతా పార్టీ విప్‌గా ఎన్నుకోబడ్డారు. అనంతరం అమరావతిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన ఉపేక్షించేది లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిరక్షణ కుంటూ పడిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి జరిగిన అభివృద్ధి శూన్యం. ప్రస్తుతం జూలై 24న ప్రవేశపెట్టడానికి కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బిజెపి పెద్దపీట వేసిందని. అమరావతి అభివృద్ధికి అధిక నిధులు, జాతీయ రహదారుల అభివృద్ధి, విద్యా,రక్షణ శాఖ ,పారిశ్రామిక శాఖ ఉపాధి అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కృషి చేస్తానని తెలిపారు.

# కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డాక్టర్ కె. మంజుల



కలికిరి మేజర్ న్యూస్ : కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డాక్టర్ కె. మంజుల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సమన్వయకర్త డాక్టర్ జివిఎస్ పాండురంగ తిరుపతి వ్యవసాయ కళాశాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బదిలీ అయ్యారు. డాక్టర్ మంజుల మొదటిగా వ్యవసాయ పరిశోధనా స్థానము, అనంతపురం నందు సైంటిస్టు (ఎంటమాలజీ) గా 1999 నుంచి 2003 వరకు 4 సంవత్సరాలు నిర్వర్తించి ఎంతో మంది రైతులకు సేవ చేశారు. తదుపరి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు 2003 నుంచి 2018 వరకు మరియు 2020 నుంచి 2024 వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను, అసోసియేట్ ప్రొఫెసర్ గాను, ప్రొఫెసర్ గాను, ప్రొఫెసర్ అండ్ హెడ్ గాను 19 సంవత్సరాలు బాధ్యతలు నిర్వర్తించి వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. 2018 నుంచి 2020 మధ్య ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి నందు ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేశారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి, వ్యవసాయ విద్యను అభ్యసించి, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి సిబ్బంది సహకారంతో అన్నమయ్య జిల్లా రైతులకు చిత్తశుద్ధితో సేవలందిస్తానని తెలియజేశారు.

# కృత్రిమ మేధస్సు పాత్రపై మిట్స్ కళాశాలలో వర్క్ షాప్

- ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కె.వి.ఆర్ రవిశంకర్



కురబలకోట,మేజర్న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు సంయుక్తంగా మొబిలిటీ మరియు స్మార్ట్ సిటీలలో కృత్రిమ మేధస్సు పాత్రపై గురువారం కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ వారు మూడు రోజుల పాటు కళాశాల, ఇతర కళాశాలకు చెందిన విద్యార్థులకు, అధ్యాపకులకు వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.వి.ఆర్ రవిశంకర్, సివిల్ ప్రొఫెసర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, వరంగల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ సిటీలలో మొబిలిటీ అనేది ప్రపంచ వ్యాప్తంగా పట్టణ ప్రకృతి దృశ్యాలను పునర్నిర్మించే కీలకమైన అంశమని, వేగవంతమైన పట్టణీకరణతో వచ్చే ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం,అసమర్థ రవాణా వ్యవస్థలకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొంటున్నాయన్నారు. స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్లు ఈ సమస్యలను పరిష్కరించడానికి సాంకేతికత, డేటాను ప్రభావితం చేస్తాయన్నారు.స్థిరమైన,సమర్థవంతమైన మరియు సమానమైన రవాణా నెట్ వర్కులను ప్రోత్సహిస్తాయన్నారు.పబ్లిక్ ట్రాన్సిట్,షేర్డ్ మొబిలిటీ సర్వీసెస్,సైక్లింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పాదచారులకు అనుకూలమైన డిజైన్లతో సహా విభిన్న రవాణా నమున ఏకీకరణ స్మార్ట్ మొబిలిటీ యొక్క ఒక ముఖ్య అంశమన్నారు. ఈ మల్టీ మోడల్ విధానం ప్రజలకు సౌకర్యవంతమైన, అందుబాటులో ఉండే రవాణా సౌకర్యాల ఎంపికలు అందించడం,ప్రైవేట్ వాహనాలపై ఆధారపడటాన్ని తగ్గించడం మరియు ట్రాఫిక్ రద్దీని తగ్గించడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకుందన్నారు.స్మార్ట్ సిటీలు ట్రాఫిక్ ప్రవాహాన్ని నియంత్రణ చేయడానికి,భద్రతను మెరుగుపరచడానికి కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి డేటా అనలిటిక్స్ మరియు ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) సాంకేతికతలను ఉపయోగించుకోవాలన్నారు.రియల్-టైమ్ ట్రాఫిక్ మానిటరింగ్,ప్రిడిక్టివ్ అనలిటిక్స్ మరియు డైనమిక్ రూటింగ్ సిస్టంలు రవాణా నెట్వర్క్ ను మరింత ప్రభావవంతం చేస్తాయన్నారు.సామర్థ్యాన్ని మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తాయని,స్మార్ట్ మొబిలిటీ ఇనిషియేటివ్లు ఇన్ క్లూసివిటీ మరియు యాక్సెస్బిలిటీకి ప్రాధాన్యతనిస్తాయన్నారు.రవాణా పరిష్కారాలు వికలాంగులు మరియు అట్టడుగు వర్గాలతో సహా అన్నివర్గాల ప్రజల అవసరాలను తీర్చగలవన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్, కో-ఆర్డినేటర్స్ డాక్టర్ సుదీర్ కుమార్, అనిత పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# శ్వాస ప్రక్రియల ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయి

## ప్రధానోపాధ్యాయులు షేక్ కమాల్



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని ఈ రామాపురం ఉన్నత పాఠశాల కలసపాడు మహిళ ఉన్నత పాఠశాల పెండ్లిమర్రి కస్తూరిబా గాంధీ పాఠశాల నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు యూత్ ఎంపవర్మెంట్ సెమినార్ శిక్షణ ఇస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్స్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు, సాయికిరణ్, మనోహర్ రెడ్డి, బిందులు తెలిపారు ప్రధానోపాధ్యాయులు షేక్ కమాల్ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థిని విద్యార్థులలో ఒత్తిడి తొలగించు కోవడానికి శ్వాస ప్రక్రియలు చాలా బాగా ఉపయోగపడతాయన్నారు లయబద్ధకంగా చేసే ప్రక్రియ సుదర్శన క్రియ ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని కలగజేస్తాయన్నారు ఒత్తిడి లేని జీవితం జీవించినప్పుడు విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి ప్రతిభావంతులుగా ఎదగడానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారు ఇచ్చే శిక్షణ అనంతమన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉర్దూ డిఎస్సి నిర్వహించాలని మంత్రికి వినతి



**చెన్నూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న డీఎస్సీలో ఉర్దూ డిఎస్సీని ప్రత్యేకంగా నిర్వహిం చాలని కిద్మతే కల్క్ వ్యవస్థాప కులు గయాజ్ అహ్మద్,రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ను గుంటూరు శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్‌తో కలిసి వినతిపత్రాన్ని సమర్పించినట్లు చెన్నూరు టీడీపీ యువనాయకుడు మంజూరు అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా మంజూరు అహ్మద్ మాట్లాడుతూ తాడేపల్లి లోని సచివాలయంలోని మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఛాంబర్లో మైనార్టీ శాఖ మంత్రివర్యులకు ఉర్దూ భాష అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉర్దూ పాఠశాలలో పాఠ్యపుస్తకాల కొరత ఉర్దూ ఉపాధ్యాయుల నియామకం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించమన్నారు. కడపలో నిరుపయోగంగ ఉన్న హజ్‌హౌస్ లో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనార్టీస్ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని విన్నవించామన్నారు. ఆయా సమస్యలపై మైనార్టీ శాఖ మంత్రి వర్యులు స్పందించి తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్ గాయాజ్ పాల్గొన్నారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించండి : సిసోడియా



**మదనపల్లె మేజర్ న్యూస్ :** రెవెన్యూ అధికారులు భూ సమస్యలు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని హెచ్ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో మదనపల్లి సబ్ డివిజన్ కు సంబంధించిన భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ... భూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మదనపల్లె డివిజన్‌లో భూ సమస్యల అధికంగా ఉన్నాయని అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పెట్టాలన్నారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ప్రజ లు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా గారికి తెలియజేశారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# రికార్డుల భద్రతకు బీరువా వితరణ



**పుల్లంపేట, మేజర్ న్యూస్** మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో రికార్డ్‌లు కాలిపోయిన సందర్భంగా రికార్డులు భద్రత కొరకు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రొంపిచర్ల ఆదినారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రొంపిచర్ల మురళి బీరువాను వితరణగా రెవిన్యూ అధికారులకు అందించారు. రెడ్డిపల్లి వీఆర్వో రాధకి బీరువా అందజేసి రికార్డులను భద్రపరచాలని, ప్రజల ఆస్తులకు సంబంధించి అన్ని సమాచారాలు రెవెన్యూ అధికారుల వద్ద ఉంటాయని, అలాంటి సమాచారాన్ని భద్రంగా ఉంచేందుకు, రెవిన్యూ రికార్డులకు ఎటువంటి ముప్పు ఉండకూడదనే ఉద్దేశంతోనే బీరువాని వితరణగా అందించామని మురళి తెలియజేశారు.

# అగస్టేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా చంద్రశేఖర్ రెడ్డి ఎన్నిక



కమలాపురం మేజర్ న్యూస్ మండలం పరిధిలోని చదివిరాల గ్రామంలో వెలసి ఉన్న అతి పురాతనమైన అగస్టేశ్వర వేణు గోపాల శ్రీ మంచాలమ్మ తల్లి వార్ల ఆలయ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు. నూతన కమిటీ సభ్యులుగా మరో ఎనిమిది మందిని నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయ ఈవో జగన్మోహన్ రెడ్డి ఆలయ చైర్మన్ కొణతాల చంద్రశేఖర్ రెడ్డి కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ పురాతనమైన శివాలయా అభివృద్ధికి అన్ని విధాల నూతన కమిటీ తోడ్పాటు అందించాలన్నారు. గతంలో ఈ ఆలయం శిథిలా వస్థలో ఉండేదని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఆలయ అభివృద్ధి కోసం అధికశాతం నిధులు చర్చించి ఈ ఆలయాన్ని అభివృద్ధి పథం లో నడిపించిన నడిపించామన్నారు గతంలో టిడిపి ప్రభుత్వంలోనే గాలి గోపురం నిర్మాణం చేపట్టామని అందుకు ప్రభుత్వం నుంచి గాని దాతల సహకారం తీసుకొని ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసామన్నారు అతి పురాతమైన ఈ ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ భవిష్యత్ కార్యా చరణను వివరించారు ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆలయానికి ఓ ప్రత్యేక స్థానం తీసు కోవడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.. చదిపురాల గ్రామంలోని చెరువు రిపేరు చేయించి చెరువుకు నీరు వచ్చే కట్టుకోమని కూడా పూడిక పనులు తీస్తున్నామన్నారు చనిపోయిన అభివృద్ధి కోసం అన్ని వేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తామన్నారు నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో టిడిపి నాయకులు టీడీపీ నాయకులు మండల నాయకులు రాఘవరెడ్డి, వాసుదేవ రెడ్డి,నాగిరెడ్డి, ఖాదర్‌బాషా, కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి నాగిరెడ్డి వెంకటరెడ్డి జంపాల నరసింహారెడ్డి ప్రసాద్ రెడ్డి రాఘవరెడ్డి బీసీ నేత గోపాల్ యాదవ్ మహేశ్వర్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనాలను జయప్రదం చేయండి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29,30,31 తేదీల లో మదనపల్లెలో జరుగే రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనాలను జయప్రదం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణప్ప పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పీటీయం రోడ్డులో రైతు సమ్మే ళనాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా టి. కృష్ణప్ప, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిపోతున్నా పాలకుల విధానాల కారణం గా రైతులు, కౌలు రైతులు, గ్రామీణ చేతివృత్తిదారుల స్థితిగతులు రోజు రోజుకూ దిగజారుతున్నాయని ఆవేదన చెందారు. సదస్సులలో ప్రఖ్యాతి చెందిన రైతు నాయకులు, రైతు సంఘ ప్రముఖులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ,ఉద్యాన, బ్యాంకింగ్ రంగ నిపుణులు పాల్గొంటున్నారని వ్యవసాయ రంగ పరిరక్షణకు రైతులు వ్యవసాయ మద్దతు దారులు పాల్గొని సదస్సులను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం. అష్రఫ్‌అల్లి, జి.రఘునాథ్, పి.నారాయణస్వామి, ఎస్.తంబయ్యశెట్టి, ఉత్తన్న రామచంద్ర, రియాజ్, హబీబ్ పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధి నివారణ టీకాలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్** రానున్న ఆగస్టు 18 వరకు మండలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారిణి దస్తగిరమ్మ తెలిపారు. గురువారం మండల పరిధిలోని చలివెందుల, దేవగుడి, సుగుమంచిపల్లె గ్రామాల్లో ఉచిత ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశువుల్లో ముద్దచర్మ వ్యాధి వ్యాప్తి చెందకుండా పోష కులు పశువుల పాకల శుభ్రత పాటించాలన్నారు. వ్యాధి సోకకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# వరిలో కాలిబాటలతో తెగుళ్ల నివారణ

## జిల్లా వ్యవసాయాధికారి ఐతే నాగేశ్వరరావు



**చెన్నూరు మేజర్ న్యూస్** వరిలో తూర్పు,పడమర దిశలుగా కాలిబాటలు ఏర్పాటు చేస్తే పంట తెగుళ్ల బారిన పడకుండా నివారించి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయాధికారి ఐతే నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చెన్నూరు పొలాల్లో నాటిన వరిని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరి నాట్ల సమయంలో మీటరున్నర నుంచి రెండు మీటర్ల వ్యవధిలో కాలి బాటలు ఏర్పాటు చేసి వరిపంటను సాగు చేయాలన్నారు. దీంతో పొలానికి కలుపు నాశిని మందులు యూరియా, ఇతర పోషకాహార మందులు వేసినప్పుడు కాలిబాటల నుంచి పొలానికంతటికి సమపాళ్లలో చేరుతుందన్నారు. వాన కాలంలో గాలి వెలుతురు బాగా తగిలి వరి పంట బాగా దుబ్బు చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. సుడిదోమ సోకకుండా మొక్క ఆరోగ్య వంతం గా పెరుగుతుందన్నారు. కాలి బాటల ద్వారా ఎలుకల బెడదను కూడా తగ్గించుకోవచ్చు కోవడంతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. తనిఖీలో మండల వ్యవసాయ అధికారి కే.శ్రీదేవి,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్ కుమార్ రెడ్డి,చెన్నూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి ...కేసు నమోదు



**వీరబల్లి, మేజర్ న్యూస్** మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీ షికారు పాలెంకి చెందిన కొండమ్మ (చిన్ని)అనే మహిళ అక్రమ సంబంధం పెట్టుకుందని ఆ మహిళపై దాడి చేసి గాయపరిచారు వివరాల్లోకెళితే అదే గ్రామానికి చెందిన మనోహర అనే వ్యక్తి తన భార్య అయిన విజయలక్ష్మిని ఐదు మంది పిల్లలను వదిలేసి సొంత బావమరిది భార్య అయిన కొండమ్మ (చిన్ని)ను ఐదు నెలల క్రితం తీసుకుపోయి వివాహేతర సంబంధం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్నారు. కొండమ్మకు భర్త ఇద్దరు పిల్లలు కూడా కలరు. ఆమె భర్త ఇద్దరు పిల్లలను వదిలేసి అన్న వరస అయిన మనోహర్‌తో అక్రమ సంబంధం పెట్టుకొని వెళ్లిందని స్థానికులు తెలుపుతున్నారు. మనోహర్ ఇతర ప్రాంతాలకు వెళ్లి నకిలీ బంగారు వ్యాపారం చేస్తూ ఉంటాడని చెప్పారు. ఆ డబ్బుతో విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఇలా అక్రమ సంబంధాలు పెట్టుకుని తిరుగుతూ ఉంటాడని గ్రామస్తులు తెలిపారు. ఈ క్రమంలో గత బుధవారం మనోహర్ సొంత గ్రామమైన షికారు పాలెంకు కొండమ్మను తీసుకు వచ్చి తన నివాసంలో ఉంచాడు. ఈ విషయం తెలుసుకున్న తన భార్య విజయలక్ష్మీ, అత్త నాసరమ్మ కలిసి కొండమ్మను ఇంట్లో నుండి బయ టకు తీసుకువచ్చి చెట్టుకు కట్టేసి పరకలతో కోడిగుడ్లతో కొట్టడం జరిగింది. ఈ విషయాన్ని స్థానికులు వీడియోలు చిత్రీకరించి స్థానిక పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లారు. అక్కడ జరిగిన సంఘటనను చూసి ఇరువురిని స్థానిక పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకురావడం జరిగింది. ఎస్సై చంద్రమోహన్ ఇరువురిని దండించి గురువారం ఉదయాన్నే స్టేషన్‌కు రావాలని ఆదేశించి బుధవారం రాత్రి గ్రామానికి పంపడం జరిగింది. మనోహర్ అనే వ్యక్తి కొండమ్మను గురువారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం చేర్పించడం జరిగింది. అక్కడ మీడియాతో స్థానిక ఎస్సై తనకు న్యాయం చేయలేదని ఫిర్యాదు చేసింది. ఈ విషయం జిల్లా స్థాయిలో వైరల్ కావడం జరిగింది. స్థానిక ఎస్సై చంద్రమోహన్ బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# అంతరించిపోతున్న కులవృత్తులు

## పెరుగుతున్న నిరుద్యోగ సమస్య



మైలవరం మేజర్‌న్యూస్: కులవృత్తులు అంతరించిపోతున్న మారుతున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదు. కులవృత్తులను ప్రోత్సహిస్తే నిరుద్యోగ సమస్యకొంతవరకైనా తిరిగినట్లే. పురాతన కాలంలో పల్లెల్లో అనేక మంది కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కులవృత్తుల జీవన విధానం కూడా నేడు విచ్చిన్నమైపోయింది. నేడు మట్టితో కుండలు చేసి, కాల్చి అందించే వారే కరువయ్యారు. చర్మకారులు చర్మాని తీసి చెప్పులు కుట్టేవారు కరువయ్యారు. ప్రభుత్వాలు కులవృత్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వృత్తులను ప్రోత్సహిస్తే కులవృత్తులకు పూర్వ వైభవం వచ్చి సాంప్రదాయం సాక్షాత్కరిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో సైతం కులవృత్తులను ఆశ్రయించే వారు నేడు మచ్చుకైన కనిపించడం లేదు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటుతున్న పల్లె పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న కులాంతర సంబంధంలేని కుల వృత్తుల వారు ఇంకా నిరుపేదరికంలోనే నలుగుతున్నారు. సంస్కృతి సాంప్రదాయం చరిత్ర కలిగిన కులవృత్తులను వీడి పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస వెళ్లి బతుకు జీవుడా అంటూ కాలం నెట్టుకొస్తున్నారు. రాయలసీమలో కులవృత్తిని నమ్మి జీవనం గడుపుతున్న చేనేత,కుమ్మరి,కమ్మరి, స్వర్ణకార,రజక,నాయి బ్రాహ్మణ,దేవాంగులు దూదేకుల,ఎరుకల, వడ్డెర వంటి ఎన్నో కుటుంబాలతో పాటు ప్రాచుర్యం గల శిల్పులు అద్భుతంగా బొమ్మలు గీసేవారు. వీరికి నేడు పూట గడవడం కూడా కష్టం అవుతుంది. వీరు నమ్మిన వృత్తులు కుటుంబాలు కూడా పోషించలేక భోజనం కూడా పెట్టలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వీరిని కృంగదీస్తున్నాయి. ఉదాహరణకు వివాహ, వేడుక సమయాల్లో గ్రామాల్లో పండుగలు ఇతర మహోత్సవ కార్యక్రమాలకు స్థానికంగా ఉండే ఆర్టిస్టులు బ్యానర్స్ ఇతర డెకరేషన్ చేసేవారు ఇప్పుడు వారికి అవసరమే లేదు. పర్యావరణాన్ని పాడు చేసే ఫ్లెక్సీల ఆదరణ పెరిగింది. ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే మట్టికుండలలో ఆహారం వండుకొని తినే సాంప్రదాయం నేడు కనుమరుగయ్యింది. పల్లెలు చిన్నచితక తప్ప మట్టి కుండల వాడకం ఒక వేసవి మినహాయించి వాడటం లేదు. ఈ ఫలితంగా కుమ్మరి కుండలు కరువయ్యాయి. చేతివృత్తులలో భాగం అయిన ఎదురు బుట్టల అల్లిక పూర్తిస్థాయి ఉపాధిని ఇవ్వలేకపోతున్నాయి. ఈ విధంగా నేడు కులవృత్తులు కనుమరుగవుతున్నాయి. కులవృత్తుల వారిని ప్రభుత్వం ప్రోత్సాహాలు అందించి ఆదుకోవాలని పలువురు కులవృత్తుల వారు కోరుతున్నారు.

# సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చర్



రాజంపేట,మేజర్ న్యూస్: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 3ఎస్ ప్రిఫ్యాబ్ బిల్డింగ్ సిస్టమ్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ గెస్ట్ లెక్చర్ కు వక్తగా జె. క్రాంతి కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సిపిడబ్ల్యుడీ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఐటీ తాడేపల్లె గూడెం కళాశాల కన్ స్ట్రక్షన్ ను 3ఎస్ ప్రిఫ్యాబ్ బిల్డింగ్ సిస్టమ్ ను ఉపయోగించి ఎలా నిర్మించారో వివరంగా పేపర్ ప్రెజెంటేషన్, వీడియో ద్వారా తెలియజేశారు. అలాగే ఈఎస్ఈ, గేట్ వంటి పరీక్షలలో మంచి ర్యాంక్ ఎలా సాధించుకోవాలో వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు నూతన కట్టడాల పద్దతులను తెలుసుకోవాలని కోరారు. అలాగే క్రాంతి కుమార్ రెడ్డి వలే కష్టపడి చదివి ఇంజనీరింగ్ సర్వీసెస్ లో మంచి ర్యాంక్ తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి నరేష్ కుమార్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ బి రఘునాథరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందుబాటులోనికి మహీంద్రా నవత ఆటోమోటివ్స్

కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్ : సీఏజీఆర్ ప్రాతిపదికన 2024 ఆర్థిక సంవత్సరంలో 46 శాతం వ్యాపార పరిమాణం పెరుగుదలతో నాలుగేళ్ల పటిష్ట వృద్ధి సాధించిన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ (ఎంటీబీడీ) ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో నవత ఆటోమోటివ్స్ పేరిట కొత్తగా అధునాతన డీలర్‌షిప్‌ను ప్రారంభించిందని మహీంద్ర అండ్ మహీంద్ర బిజినెస్ హెడ్ (కమర్షియ ల్ వెహికల్స్) జలజ్ గుప్తా తెలిపారు.ఇది 87,000 చ. అ. విస్తీర్ణంలో మొత్తం 8 వెహికల్ సర్వీస్ బే లతో ఏర్పాటైంది. బీఎస్6 ఓబీడీ శ్రేణి ట్రక్కులకు సంబంధించి రవాణాదారుల లాభదాయకతను మరింత పెంచేందుకు తోడ్పడే హామీనిచ్చే "జ్యాదా మైలేజ్ నహీ తో ట్రక్ వాపస్" పేరిట కొత్త మైలేజ్ గ్యారంటీని ఆవిష్కరించిన సంద ర్భంగా తమ వాహనాల అత్యుత్తమ సాంకేతిక సామర్థ్యాలను గుప్తా వివరించారు. పటిష్టమైన డీలర్ భాగస్వాములకు తోడు అధునాతన 35 యూనిట్లు, కస్టమర్ సర్వీస్‌లో కొత్త ప్రమాణాలు నెలకొల్పేందుకు, ఎంటీబీ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు తోడ్పడగలవని ఆయన తెలిపారు

# మైనార్టీలకు ఉచిత ఏపీ టెట్ శిక్షణ

కడప అర్బన్ మేజర్‌న్యూస్ : జిల్లా మైనార్టీ అభ్యర్థులకు 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్' తరపున ఉచిత టెట్ కోచింగ్ ఇవ్వబడునని అ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ టి దామోదర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. 45 రోజుల పాటు టెట్ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఇది కేవలం 100 మందికి మాత్రమే పరిమితం. కావున వెంటనే 'శ్రీ వెంకటసాయి కోచింగ్ సెంటర్' ను సంప్రదించి తమ పేరుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ అవకాశాన్ని ఉమ్మడి కడప జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోగలరని అయన తెపారు. ఉచిత ఏపీ టెట్ శిక్షణకు దరఖాస్తు చేసుకొనే చివరి తేదీ 31-07-2024. ఉచిత ఏపీ టెట్ కోచింగ్ ఆగస్టు 01నుండి ప్రారంభమ వుతుందని డైరెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9346634795, 9014803964 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదు

### పాత సచివాలయ ఆవరణని శుభ్రపరిచిన ఎస్ఐ బృందం



రాజుపాళెం,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశానుసారం బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం ధూమపానం సేవించకూడదని గురువారం టంగుటూరు గ్రామంలోని పాత సచివాలయ ఆవరణాన్ని రాజుపాళెం ఎస్ఐ పి.తులసి నాగప్రసాద్ సిబ్బంది పంచాయతి కార్యదర్శి బాబు ప్రజల ఆధ్వర్యంలో పరిశుభ్రం చేశారు. అక్కడే మద్యపానం ధూమపానం సేవించరాదని ఇది నిషేధిత ప్రదేశమని పోస్టర్ ను అంటించారు. అక్కడే మద్యం త్రాగి పారివేసిన వస్తువులు ఇతరత్రా చెత్తాచెదారాన్ని కుప్పగా పోసి నిప్పంటించారు. పాత సచివాలయం ఆవరణంలో ఉన్న చెత్తాచెదారాన్ని ఏరివేసేందుకు స్వయంగా ఎస్ ఐ నడుం బిగించి పరిశుభ్రం చేస్తుండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డుకు అడ్డంగా విరుచుకుపడ్డ చెట్టుకొమ్మలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం పరిధిలోని కొర్లకుంట క్రాస్ నుండి గ్రామాలకు వెళ్లే రోడ్డుపై వేప చెట్టు కొమ్మలు రోడ్డుకి అడ్డంగా విరుచుకుపడడం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది ప్రభుత్వ అధికారుల స్పందించి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు కొమ్మలను తొలగించాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు

# పొంచి ఉన్న పెను ప్రమాదం



తొండూరు, మేజర్‌న్యూస్ : ఫైబర్ నెట్ తీగలు తెగి రోడ్డుపై పడిపోవడంతో వాహన దారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. మండల పరిధిలోని ఇనగలూరు నుంచి తొండూరు పోయే ప్రధాన రహదారి మధ్యలో ఫైబర్ తీగలు తీవ్రంగా ఇబ్బందులతో వాహనచోదకులు రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతుంద్ని ఏదైనా ప్రాణమిష్టం జరగక ముందే సంబంధిత యాజమాన్యం కేబుల్ వైర్లు ప్రధాన రహదారిపై లేకుండా తొలగించాలని పలువురు వాహనచోదకులు కోరుతున్నారు.

# షేక్ సమీనాకు వైవీయూ డాక్టరేట్



కడప వైవీ యూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖ పరిశోధకు రాలు షేక్ సమీనా కు వైవీ యూ డాక్టరేట్ ప్రదానం చేసింది. బయోటెక్నాలజీ ప్రొఫెసర్ ఎ. చంద్రశేఖర్రర్యవేక్షణలో " నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ పద్ధతిని ఉపయోగించి, కోళ్లలు యందు దిగుబడిని పెంచేందుకు రికాంబి నెంట్ ఇన్‌బ్రీడ్ లైన్స్ " ని అభివృద్ధి చేశారు. ఈ పరిశోధన భారత దేశములో మొదట ఆధునిక జీనోమ్ ఆధారిత పరిశోధన కావడం విశేషం. ఈమె చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వైవీయూ పరీక్షల నిర్వహణాధికారి ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు.షేక్ సమీనా రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. జాతీయ సదస్సులలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. షేక్ షమీనా డాక్టరేట్ అందుకున్న సందర్భంగా వైవియు ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, బయోటెక్నాలజీ విభాగ అధిపతి ఆచార్య పి. చంద్రమతి శంకర్, ఆచార్య ఇ.సి. సురేంద్రనాథరెడ్డి, బోధన, బోధ నేతర సిబ్బంది పరిశోధక విద్యార్థులు అభినందించారు.

# ఐవీఎఫ్ ద్వారా సంతాన ప్రాప్తి

### ప్రముఖ స్పెషలిస్ట్ డా ప్రమోద




కడప కల్చరల్ మేజర్ న్యూస్: సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ఐవీఎఫ్ ప్రక్రియ ఒక ఆశాజ్యోతి అని ప్రముఖ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోదరెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 25 వ తేదీన వరల్డ్ ఐవిఎఫ్ డే లేక వరల్డ్ ఎంబ్రియాలజిస్ట్ డే ను నిర్వహిం చుకోవడం జరుగుతుందన్నారు. 1978వ సంవత్సరం జూలై 25 వ తేదీన లూయిస్ జాయ్ బ్రౌన్ ఐవిఎఫ్ పద్ధతి ద్వారా జన్మించిన మొదటి బిడ్డ అని చెప్పారు. అప్పటినుంచి ఐవిఎఫ్ విధానం ద్వారా ఎంతోమంది సంతానాన్ని పొందారని తెలిపారు. ఏటా ఈ దినోత్సవాన ఐవిఎఫ్ ప్రాముఖ్యం తను గురించి ప్రజలు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని, అత్యాధునిక విధానాలను మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్‌లో అవలంభిస్తున్నామని తెలిపారు. క్లినిక్ ప్రారంభించి 3 సంవత్సరాలు అవుతుందన్నారు. ఇప్పటివరకు 70 కి పైగా ఆరోగ్యకరమైన శిశువులు జన్మించారన్నారు. తమ హాస్పిటల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన ఎంబ్రియాలజిస్టులు, ఆండ్రాలజిస్టులు అందుబాటులో ఉన్నారన్నారు. అనుభవజ్ఞులైన నర్సులు ప్రత్యేకంగా నర్సింగ్ కేర్ ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ లో తమ మాతృత్వ కలను నెరవేర్చుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ వైద్యులు డాక్టర్ ముబీన్, మేనేజర్ వనజా రెడ్డి, సిబ్బంది మధు, పవన్,పద్మ, ఆశాజ్యోతి, రాము తదితరులు పాల్గొన్నారు.